**నన్ను కలవడానికి ఎవరినీ రానీయను**

ఒకప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ సృష్టించిన దర్శకుడు వంశీ. ఆ సినిమాలను ఇప్పటికీ మళ్లీ మళ్లీ చూసేవాళ్లున్నారు. ఆయన మార్క్ సినిమాలను ఇష్టపడేవాళ్లు ఉన్నారు. అలాంటి వంశీ తాజాగా 'జర్నలిస్ట్ ప్రేమ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మా ఇంట్లో నేను ఒక్కడినే ఉంటాను. ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ సినిమాను గురించి మాత్రమే ఆలోచన చేస్తాను" అని చెప్పారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ మృతి**

హిందీ సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. 'సన్ ఆఫ్ సర్దార్', 'ఆర్.. రాజ్‌కుమార్', 'జై హో' వంటి సినిమాలతో ఆయన ప్రేక్షకులకు సుపరిచితులు. ఆయన ఆకస్మిక మరణం బాలీవుడ్ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

సూర్యాపేట | ఆదివారం | 25-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:79 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

- భారత్‌లో ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7 కొత్త వేరియంట్ల గుర్తింపు
- ఢిల్లీ, ఏపీ, కర్ణాటకలో ఆసుపత్రుల సన్నద్ధతకు ప్రభుత్వాల చర్యలు
- ఆసియా దేశాల్లో జేఎన్.1 వేరియంట్‌తో అధిక వ్యాప్తి
- లక్షణాలు స్వల్పమే, ఆందోళన వద్దంటున్న నిపుణులు




## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు..

- అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే తొలిసారి
- చివరిసారిగా 2009లో మే 23నే కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- గతేడాది మే 30న దేశంలోకి ప్రవేశించిన రుతుపవనాలు





## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం




- హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం కుండపోత వర్షం
- నగరంలోని అనేక ప్రాంతాలు జలమయం, రోడ్లపై నీరు
- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు, ట్రాఫిక్‌కు అంతరాయం

## ఎల్ఐసీ సంచలనం..

- 24 గంటల్లో లక్షల పాలసీలు, గిన్నిస్ రికార్డు
- ఈ ఏడాది జనవరి 20న ఈ అరుదైన ఘనత సాధించినట్లు సంస్థ ప్రకటన
- దేశవ్యాప్తంగా 4.52 లక్షల ఏజెంట్లు, 5.88 లక్షల పాలసీలు జారీ
- బీమా రంగ చరిత్రలో ఇది ఒక సరికొత్త అధ్యాయమని ఎల్ఐసీ వెల్లడి







## అమరావతినే రాజధానిగా గుర్తించండి..

- ఏపీ పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని హెూంమంత్రి అమిత్ షాను కోరిన సీఎం
- గత ప్రభుత్వ మూడు రాజధానుల నిర్ణయం ప్రజల భవిష్యత్తుతో చెలగాటం అన్న ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ,మే24,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని అధికారికంగా గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అవసరమైన సవరణలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 24 రాష్ట్రాలతో నిర్వహించిన శాంతిభద్రతల సమీక్షా సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదన అనాలోచిస్తాం..




## హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతించాలి....

- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి - ప్రత్యేక సమావేశం
- రీజినల్ రింగురోడ్డు ఉత్తర, దక్షిణ భాగాలకు ఏకకాలంలో ఆమోదం తెలపాలని కోరిక
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్రమే భరిస్తుందని వెల్లడి

**- ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,మే24,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్ సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులపై ఆయన ప్రధానికి వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## రేవంత్ రెడ్డి, కవిత మంచి ఫ్రెండ్స్...

- కేసీఆర్ పిల్లలు రాజకీయాల్లోకి రావడమే బీఆర్ఎస్ ప్రస్తుత దుస్థితికి కారణమన్న అర్వింద్
- వాస్తవానికి కేసీఆర్ తర్వాత హరీశ్ రావుకే ఆ స్థానం దక్కాలని వ్యాఖ్య
- ఎన్ని విమర్శలున్నా తెలంగాణ సాధన ఘనత కేసీఆర్‌దే
- బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

12

మే24,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంచి స్నేహితులని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కానీ, ప్రస్తుతం సీఎంగా ఉన్న తరుణంలో కానీ రేవంత్ రెడ్డి ఎప్పుడూ కవితను విమర్శించలేదని ఆయన గుర్తుచేశారు.



## కడప జిల్లాలో రోడ్డు ప్రమాదం

- అక్కడికక్కడే ఐదుగురు మృతి
- సి.కె.దిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ వద్ద ప్రమాదం
- మృతుల్లో చిన్నారి, ముగ్గురు మహిళలు

12



## కాంగ్రెస్ డీఎన్ఏలోనే కరప్షన్ ఉంది...

**బీఆర్ఎస్ పై నిందలు..** **బిల్డర్లతో దందాలు..**

- ఓటుకు నోటు కుంభకోణం ఎవరూ మర్చిపోలేదు
- శనివారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ప్రెస్ మీట్
- ఢిల్లీ పెద్దలకు చందాలు..
- రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదు మూటల మనిషి
- మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,మే24,(నిజం చెపుతాం) తెలంగాణ సంపదను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి దోచిపెడుతున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటీఎంగా మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన 'బీఆర్ఎస్ పై నిందలు.. బిల్డర్లతో దందాలు.. ఢిల్లీ పెద్దలకు చందాలు' అన్న చందంగా నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదు మూటల మనిషి అని ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారని, అది నిజమని తాజాగా తేలిందని చెప్పారు.ఢిల్లీకి మూటలు మోసి పదవులు కొనుక్కున్నాడని, పీసీసీ చీఫ్ పదవి కోసం రూ.50 కోట్లు చెల్లించాడని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి గతంలో ఆరోపించారని కేటీఆర్ గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో రేవంత్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై కేటీఆర్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ డీఎన్ఏలోనే కరప్షన్ ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రాహుల్ గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్

- పరువునష్టం కేసులో జారీ చేసిన జార?ండ్ చైబాసా కోర్టు
- జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశం
- 2018 లో అమిత్ షాను ఉద్దేశించి రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- ఎంపీ- ఎమ్మెల్యే కోర్టులో పరువునష్టం కేసు దాఖలు



మే24,(నిజం చెపుతాం) లోక్ సభ ప్రతిపక్ష నేత, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి జార?ండ్‌లోని చైబాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. 2018 నాటి పరువు నష్టం దావా కేసులో ఈ వారెంట్ ఇచ్చింది. జూన్ 26న వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని రాహుల్ గాంధీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది.

### రాహుల్ పై కేసు ఇదే..

2018లో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. "హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా బీజేపీకి అధ్యక్షుడు కాగలడు" అని రాహుల్ వాఖ్యానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యాఖ్యలు బీజేపీ కార్యకర్తలందరినీ అవమానించేలా ఉన్నాయని, పరువు నష్టం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత ప్రతాప్ కతియార్ 2018 జులై 9న చైబాసా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సీజేఎం) కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తదనంతర కాలంలో, జార?ండ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ పరువు నష్టం కేసును 2020 ఫిబ్రవరిలో రాంచీలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ ఈ కేసు చైబాసాలోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు బదిలీ అయింది. ఈ కేసును విచారణకు స్వీకరించిన మేజిస్ట్రేట్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేశారు.కోర్టుకు హాజరు కాని రాహుల్..కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ రాహుల్ గాంధీ విచారణకు హాజరుకాలేదు. దీంతో తొలుత ఆయనపై బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఈ వారెంట్‌పై స్టే విధించాలని కోరుతూ రాహుల్ గాంధీ జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను 2024 మార్చి 20న హైకోర్టు కొట్టివేసింది. అనంతరం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరుతూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా చైబాసా కోర్టు తిరస్కరించింది.

# తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి

ఆలేరు మే 24 (నిజం చెపుతాం) దేశభద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి, "ఆపరేషన్ సింధూర్ "తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మన భారత వీర జవాన్ల విజయానికి సంఘీభావంగా వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గ కేంద్రంలోని ఆలేరు పట్టణంలో మే 25వ తేదీ ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు స్థానిక వివేకానంద విగ్రహం వద్ద నుండి దుర్గామాత ఆలయం వరకు తిరంగా



ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా భారత త్రివిధ దళాల గౌరవ వందనం చేద్దామని భారతీయ జనతా పార్టీ నాయకులు అయిలి సందీప్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కుల మతాలకు,రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్యంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి ఒక్కరు కూడా భారత జవాన్లకు బాసటగా నిలవాలని ఈ యొక్క తిరంగా సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని అన్నారు.

# ముగిసిన వృత్యంతర శిక్షణ కార్యక్రమం

ఆలేరు మే 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తేదీ:20-05-2025 నుండి 24-05-2025 (5) రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు శనివారం నాడు విజయవంతంగా పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ తెలిపారు. అలాగే వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా మంతపురి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోట శ్రీనివాస్ రావు ధనిక పేద తేడా ఉండొద్దని కుల,మతాల కలహాలు వద్దని ఏకపాత్రాభినయం ద్వారా ప్రదర్శించారు. మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి కోట శ్రీనివాస్ రావు ను అభినందిస్తూ వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమాలని విజయవంతం కావడానికి సహకరించిన ఆర్పీ లకు,ఉపాధ్యాయులకు,ఎం.ఆర్.సి సిబ్బంది,సి.ఆర్.పి లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉ



పాధ్యాయులురమాదేవి,శోభారాణి,తిరుపతిరెడ్డి,శ్రీనివాస్,చిట్టిబాబు,దశమంతరెడ్డి,శివాయనమః,సురేష్,స్వాతి,సతీష్,నరేష్,చైతన్య,రాధిక,తిరుపతి,శ్రీను,పరశురాములు,బాబా తదితరులు %న%పాల్గొన్నారు.

# కొలనుపాకను సందర్శించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్

ఆలేరు మే 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలోని సోమేశ్వరాలయం మరియు జైన దేవాలయంను సందర్శించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్. అనంతరం బిజెపి నాయకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తేరాల నరసింహులు,అంకం రాజు,తేరాల శంకర్,మిట్టపల్లి భాస్కర్ గౌడ్,వాసం కిషోర్,మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట మే 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గంలోనీ యాదగిరి గుట్ట పరిధిలోని కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి కాళేశ్వరం శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమం లో పుణ్య



స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని,పవిత్ర నది స్నానం చేయడం ఒక అపురూప ఘట్టం అని,పుష్కర సమయంలో నది స్నానం ఆచరించడం మహా పుణ్యం మని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి**

మోటకొండూరు: మే 24(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని చందేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లేపల్లి ఐలయ్య గారి కుమార్తె బొల్లేపల్లి వసంత ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ...మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలిసిన వెంటనే శనివారం రోజు వసంత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ



నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన నీలం దంపతులు

ఆలేరు మే 24 (నిజం చెపుతాం) పిసిసి అధ్యక్షులు భూమా మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నీలం దంపతులు. యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ,మాజీ ఆలేరు నియోజక వర్గం ఇంచార్జి నీలం వెంకట స్వామి దంపతులు పీ.సి.సి అధ్యక్షులు భూమా మహేష్ కుమార్ ను కలిసి ఆయనకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.



# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే చర్చలు జరపాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోదా శ్రీరాములు**

సంస్థాన్ నారాయణపురం,మే24,(నిజం చెపుతాం):కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కొనసాగిస్తున్న ఆపరేషన్ కగారును ఆపి మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మావోయిస్టులను హతమార్చడానికి చతిస్గడ్ తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లో కాల్పుల మోతలతో దండకారణ్యం ఆదివాసి ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఈ దాడుల్లో అమాయక ప్రజలు బలి అవుతున్నారని ఆయన అన్నారు. మేము చర్చలకు వస్తామని మావోయిస్టులు ప్రకటించినప్పటికీ వారి ని శాంతి చర్చలకు పిలవకుండా కేంద్ర హోం మంత్రి వారిని అంతమొందించడమే మా లక్ష్యం అని చెప్పడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు సమావేశానికంటే ముందు సిపిఐ జాతీయ నాయకులు అమరజీవి నల్లమల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ప్రజా సమస్యలే అజెండాగా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు అన్ని గ్రామాలలో పార్టీ గ్రామ శాఖ మహాసభలను నిర్వహించాలని ఆ తర్వాత మండల



మహాసభ నిర్వహించు కోవాలని సూచించారు. రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసి నారాయణపురం మండలంలో మొనగాని పార్టీగా నిలుపాలని దీనికోసం మండల నాయకుడు కార్యకర్తలు సమిష్టిగా ముందుకెళ్లాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ,వీరమల్ల యాదయ్య,సుర్వి నరసింహ,మంచాల జంగయ్య, దుబ్బాక సంజీవ,కొప్పు సుధాకర్,ముత్యాల అంజయ్య,మన్నే భీమారెడ్డి,గుండు నరసింహ,కొర్ర శంకర్,బీనపల్లి గాలయ్య,లచ్చు, బద్దులు శ్రీనివాస్,తదితరులు, పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా**

సంస్థాన్ నారాయణపురం,జనగాం,మే24,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మునుగోడు క్యాంప్ ఆఫీసు నందు జూన్ 1వ తారీకు మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ,ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మా,పత్రిక సమావేశంలో తెలియజేశారు. ఇందులో భాగంగా 10 పదవ,12వ తరగతి అండర్ గ్రాడ్యుయేట్,డిప్లమా హెూల్డర్,బి ఫార్మ,ఎం ఫార్మా,హెూటల్ మనేజ్మెంట్,డ్రైవర్స్,బీటెక్,ఎంటెక్,బిఎ,బిఎస్సి,బీకాం,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివినటువంటి యువత యువకుల కోసం ఈ యొక్క మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని,యువతీ యువకులకు సువర్ణ అవకాశం అని ఆయన,పత్రికా ముఖంగా తెలియజేశారు.

# విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న పాలకులు

**- పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది**

**- చౌటుప్పల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు**

చౌటుప్పల్,మే24నిజం చెపుతాం):ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వ కనుసన్నల్లో నడుపుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేదలకు నాణ్యమైన విద్యను పాలకులు దూరం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను యదేచ్ఛగా పెంచుకుంటున్నా విద్యా సంబంధిత అధికారులు, పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఎలాంటి అనుమతులు లేకున్నా నారాయణ,చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ఆవహించాయి. ప్రభుత్వాన్ని నడిపే మంత్రులు,ఎంపీ, ఎమ్మెల్యే,టీచర్ ఎం.ఎల్.సి లు విద్యా సంస్థలను నడిపిస్తూ విద్యను వ్యాపారం చేస్తుంటే పేద విద్యార్థులకు ఎం న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు




మారినా పాలకుల బుద్ధి మారడంలేదని అన్నారు. ఇప్పటివరకు తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం విద్యపై పాలకులకు ఉన్న చిత్త శుద్ధి కనబడుతుందని అన్నారు. వెంటనే ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించి అందరికి సమాన నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఇ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు,చౌటుప్పల్ మండల కార్యదర్శి తెగుల్ల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,పుట్టల ఉదయ్ కుమార్,పొట్లచెర్వు గాయత్రి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి పోక్ టీవీ యుట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో లవ్ ఫెయిల్యూర్ సాంగ్ చిత్రీకరణ

చౌటుప్పల్,మే24(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో పౌర్ణమి పోక్ టీవీ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలలో ఒక లవ్ ఫెయిల్యూర్ సాంగ్ శనివారం రోజు పూర్తి అయింది. ఇందులో అక్షిత్,మార్వెల్ మరియు,సిరి,రావుల హీరో హీరోయిన్లుగా నటించారు. అన్న క్యారెక్టర్ గా మున్నాభాయ్ చేస్తున్నాడు. అలాగే మదర్ క్యారెక్టర్ సీనియర్ నటి రాధిక నటించారు. దీనికి డైరెక్టర్ మరియు కొరియోగ్రాఫర్ గా ధీరజ్ స్టైల్ దర్శకత్వంలో చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో ప్రియురాలు మోసగించిన తర్వాత మాతృ ప్రేమ ఎలా ఉంటుందో అది చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంగ్ నిర్మాతగా ఆకుల శ్రీకాంత్ రెడ్డి మరియు దేశట్ల ప్రవీణ్ షూటింగ్ సక్సెస్ ఫుల్ గా జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెల 26 రోజున



ప్రోమో రిలీజ్ చేస్తున్నట్టు డైరెక్టర్ ధీరజ్ తెలిపారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ

ఇల్లంతకుంట మే 24(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లాచైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినటువంటి జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మీయ సమ్మేళనంకు విచ్చేసి,విజయవంతం చేసినా తెలంగాణా రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగె శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కమిటీ మండల



కమిటీ సభ్యులు మండల చైర్మెన్. కాసుపాక శ్రీనివాస్జనరల్ సెక్రటరీ పినికాశి మనోహర్ జాయింట్ సెక్రటరీలు నారెడ్డి రాజశేఖర్ కాసుపాక బాబుస్టేట్ ఎక్స్యూటివ్ మెంబర్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి మీడియా కన్వీనర్ తిప్పారపు బ్రహ్మాచారి లు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలి

**- సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి**



సంస్థాన్ నారాయణపురం,మే24,(నిజం చెపుతాం):కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఆరు గ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గందరగోళం నెలకొన్నదని సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక షరతులు పెట్టి అర్హుల జాబితాను క్రమంగా తగ్గిస్తుందని వారన్నారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలన్నారు.రాజకీయ పార్టీల తోటి సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ కమిటీలను నియమించిన విషయం మనందరికీ తెలిసిందే.ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో అధికారులతో చర్చించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని వారన్నారు.గ్రామంలో ఎవరైతే ఇండ్లు లేని నిరుపేదలున్నారో వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ అధికారులపై విశ్వాసం ఉందని నిజమైన అర్హులకే ఇల్లు మంజూరు అవుతుందనే నమ్మకం ఉన్నదనే విషయాన్ని వారు గుర్తు చేశారు.అధికార పార్టీ నేతల చుట్టూ తిరిగితేనే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే విధానం,గ్రామాల్లో ప్రజల్లో చర్చ జరుగుతున్న విషయం అధికారులు గమనించాలి.నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తేలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై పోరాటానికి సైతం సిద్ధమని వారన్నారు.రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.అద్దె ఇళ్లలో,ఇల్లు లేక నిలువ నీడ లేక అవస్థలు పడుతున్న నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఎంత వరదాకైనా పోరాటనికి సిద్ధమని వారికి మా పార్టీ పరంగా అండగా ఉంటామని అన్నారు.అధికార పార్టీ నాయకులు పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం నుంచి గ్రామానికి మరిన్ని ఇండ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలే తప్ప,గ్రామంలోని నిజమైన అర్హుల సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయొద్దనే విషయాన్ని గుర్తు చేశారు.మా పార్టీ,మీ పార్టీ అనే ఆలోచన ధోరణి లేకుండా ఇల్లు ఉన్నదా లేదా అనే విషయాన్ని గుర్తించి సర్వే నిర్వహించి ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగకుంటే ప్రభుత్వ కార్యాలయాల ముందు నిజమైన అర్హులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా గ్రామస్తుల సమక్షంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయానికి అతికించాలన్నారు.నిజమైన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యే వరకు మీ పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు.

# ప్రారంభానికి సిద్ధంగా పంచాయతీ కార్యాలయ భవనం

**- నూతన పంచాయతీ కార్యాలయం భవనాన్ని పరిశీలించిన మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి**





గరిడేపల్లి మే 24 (నిజం చెపుతాం)అన్ని హంగులతో అధునాతనంగా గ్రామ పంచాయతీ కార్యాలయం భవనం నిర్మాణం జరగటం చాలా ఆనందంగా ఉందని పొనుగోడు మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి అన్నారు. శనివారం రోజు పొనుగోడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం వారు విలేకరుల తో మాట్లాడుతూ మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల నుండి భవన నిర్మాణానికి ఇరవై లక్షల రూపాయలు నిదులు కేటాయించారని, అట్టి నిధులతో నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణం చేయడం జరిగిందని, కార్యాలయ నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, పూర్తి నాణ్యతతో నిర్మాణం జరిపినట్లు ఆమె తెలియజేశారు. అన్ని హంగులు, వసతులతో నిర్మాణం పూర్తి చేసినట్లు అందుకు సహకరించిన గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందిపాటి సైదులు, ఆనంతు చంద్రయ్య, చందా సైదిరెడ్డి, ఏసీరెడ్డి నాగిరెడ్డి, అల్లుబెల్లి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్డు...

**- అడుగుకో గొయ్యితో ప్రమాదభరితంగా మారిన కామన్ పల్లి ఎస్టీ కాలనీ రోడ్డు**
**- చోద్యం చూస్తున్న అధికారులు**
**- రోడ్లపై స్పందించాలని గగోలు పెడుతున్న కాలనీ వాసులు**



జన్నారం, మే 24, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారిందని అడుగడుగున గుంతలమయమేనని ఈ దారిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసుడు తేజావత్ భరత్ నాయక్ అన్నారు.బీటీ రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ మరమ్మత్తులు చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఎవరూ మా సమస్యను పట్టించుకోవడం లేదని వాపోయారు.ఈ దారిలో వెళ్లడంతో మా వాహనాలు చెడిపోతున్నాయని ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని మా బాధలు అర్థం చేసుకొని మాకు ఈ సమస్య నుండి విముక్తి కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం





**- నేరేడుచర్ల పోలీస్ ఎస్. ఐ ఆధ్వర్యంలో .**

నేరేడుచర్ల మే 24/నిజం చెపుతాం న్యూస్: ఎస్పీ కె నరసింహ ఐపి.ఎస్. ఆదేశాల మేరకు హుజూర్నగర్ సి. ఐ. చరమందరాజు , నేరేడుచర్లఎస్. ఐ. రవీందర్ నాయక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం కెపాసిటి బిల్డింగ్ టీచర్ ప్రోగ్రాం సందర్భం గా షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపైన, పోలీసు కళాభృందంతో టీచర్స్ కి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఎస్. ఐ. రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎంకార్డ్ వివరాలు,ఓటీపీవివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేవేధింపులపై100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారులి వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ,లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను లిఅతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారుఅనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో టీచర్స్ కి అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి పి. సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, కృష్ణా రెడ్డి, వెంకట్ రెడ్డి,షఫీ, రవీందర్ రెడ్డి,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, నాగార్జున, చారి, క్రిష్ణ , గురులింగం, టీచర్స్ పాల్గొన్నారు.

# 'కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడేగజేందర్ ను కలిసిన గ్రామస్తులు'



ఇచ్చోడ,( నిజం చెపుతాం న్యూస్) మే 24:ఇచ్చోడ మండలంలోని ఆడేగామ(కె) గ్రామస్తులు,నేరడిగొండ పట్టణంలో ఆడేగజేందర్ గారి క్యాంప్ కార్యాలయంలో ఆడేగాం (కే) గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు.పలు సమస్యల గురించి, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడేగజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లారు, ఆయన మాట్లాడుతూ సానుకూలంగా స్పందించారు. మీరు చెప్పిన సమస్యల పరిష్కరిస్తానని, తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొన్నవారు,నడుకుంట ఆశన్న, వెంకట్ రెడ్డి, కల్లెం మహేందర్ రెడ్డి బర్కుంట సాగర్, అశోక్, పెంటన్న, రమేష్, ఉదయ్ కుమార్ తదితరులు కలిశారు.

# "మహిళ స్వయం సహాయక సంఘాల కన్వర్జెన్సీ మీటింగ్"



ఇచ్చోడ( నిజం చెపుతాం) మే 24 : ఇచ్చోడ మండల కేంద్రంలో శనివారం జడ్పీఎస్ఎస్ స్కూల్లో స్వయం సహాక సంఘాల సభ్యులు ఎవరైతే నిరక్షరాస్యత ఉండి, చదువుకోలేక పోతున్నారో ఆ సభ్యులను గుర్తించి,కార్యక్రమంలో ఏపిఎం దయాకర్ గారు మాట్లాడుతు చదువుకొని మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించండి,అదేవిధంగా'16 సంవత్సరాలు కు'పైబడన'వారిని గుర్తించడం వారిని ఓపెన్ స్కూల్ లో చేర్పించడం,ఇంటర్ చదివి ఫెయిల్ అయినవారిని గుర్తించి,వారికి పరీక్ష రాయించడం గురించి ఫెసిలిటీ కల్పించాలని,ఈ రోజు వాలంటరీస్ కు ఉల్లాస్ యాప్ శిక్షణ కార్యక్రమం గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఎంపీడీవో లక్ష్మణ్ గారు, ఎం ఆర్ వో గారు, ఎంఈఓ గారు,ఐకెపి ఏపీఎం దయాక గారు,సీలు, వివోఏలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# ముగిసిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల

**- వృత్యంతర శిక్షణ కార్యక్రమం.**

నేరేడుచర్ల మే 24,/నిజం చెపుతాం న్యూస్:గత ఐదు రోజులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ఈరోజుతో ముగిసింది అందరికి బోధనా పద్ధతులు తరగతి గదిలో నిర్వహించవలసిన కృత్యాలపై ఎఫ్ ఎల్ ఎన్ సోపానాలు మరియు కనీస అభ్యసన సామర్థ్యాలు తరగతి గదిలో ఎలా నిర్వహించాలని విపులంగా ఉపాధ్యాయులకు వివరించనైనది ఇవి వారి వారి తరగతులలో విద్యార్థులకు అన్ని రకాల సామర్థ్యాలు కలిగి ఉండేటట్టు బోధించాలని నేరేడుచర్ల మండల విద్యాధికారి ఈ సత్యనారాయణ మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు. ఆర్పీలు వై సత్యనారాయణ రెడ్డి , పి శ్రీధర్, మూలగుండ్ల వెంకటరెడ్డి , షఫీ, రవీందర్ రెడ్డి, ఆర్



శ్రీనయ్య' కృష్ణారెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎలా అవగాహన కల్పించాలో శిక్షణలో ప్రదర్శన ద్వారా తెలియజేశారు.

# నట్టల సప్నకు ఘన నివాళులు..



జన్నారం, మే 24, (నిజం చెపుతాం న్యూస్): తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుతేదీ 24 శనివారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో గత మంగళవారం చనిపోయినటువంటి పాలమూరు వాసి నట్టల సప్నకు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ సాధించడంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి కళాకారులు ఈరోజు తెలంగాణ వచ్చినంక ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల కళాకారులు తమ ఆట పాటల ద్వారా ప్రజల్ని చైతన్యపరిచి ఉద్యమానికి ఊతం అందించాము అన్నారు, అలాగే తెలంగాణ వస్తే మా బతుకులు మారుతాయి అని డప్పు సంకనేసి భుజాన గోంగూడేసి కాలుకు గజ్జ కట్టి మా ఆట పాటల ద్వారా ఊరువాడ తిరుగుతూ అర్ధాకలతో ఆటపాటలను నిర్వహించినాము కానీ తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కళాకారులను విస్మరించడం చాలా బాధాకరం గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వాలను అనేక విధాలుగా మా కళాకారుల గోడును విన్నవించిన గాని ఇప్పటికీ పట్టించుకోకపోవడం చాలా దారుణం ప్రస్తుతం ఎలాంటి ఆట పాట కార్యక్రమాలు లేక తెలంగాణ ఉద్యమ కళాకారుల నిరుద్యోగ కళాకారుల కుటుంబాలు నేడు అల్లాడి పోతున్నాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్రయాక్షన్ కమిటీ కొండుకూరి రాజు సభ్యులు జిల్లా కళాకారులు ఆకుల నరేష్ ,గూడ రాజేందర్ ,కొండుకూరి ప్రభుదాస్,ఆవునూరి సత్యం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గరిడేపల్లి మే 24 (నిజం చెపుతాం) గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించడం జరిగింది. శనివారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ గ్రామంలో క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న 13 మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రెండు వారాల నుంచి దగ్గు, బరువు తగ్గిపోవడం, జ్వరం రావడం, దగ్గినప్పుడు రక్తపు చారికలు పడటం పై లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి ఆరు నెలలకు ఓసారి తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే వారికి ఉచితంగా మందులు ఆరు నెలల పాటు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వారికి ఆరు నెలలకు 6 న్యూట్రిషన్ కీట్స్ నుకూడా అందజేయడం జరుగుతుంది అన్నారు.




ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. అంజయ్య గౌడ్ ఎం పీ హెచ్ ఏ శ్రీనివాస్ ఎల్ టి ఉపేందర్ ఆశ బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ..

ఇచ్చోడ మే 24:(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలంలోని నూతనంగా వచ్చిన ఎస్సై పురుషోత్తం గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, శనివార,మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సత్యవతి కుమ్రం కోటేష్ , ఏఎంసి చైర్మన్ శేషారావు ,బోథ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, ముస్తఫా, గోవర్ధన్, మండల నాయకులు, నడుకుంట,ఆశన్న, వెంకట్ రెడ్డి, ప్రవీణ్, షేక్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీయడం ఎందుకు డబ్బులు పోయడం ఎందుకు

- ఒకే నెలలో ఇద్దరు ప్రాణాలు తీసిన ప్రైవేట్ డాక్టర్లు
- పట్టించుకోని అధికారులు
- ఏదో మూడు సంవత్సరాలు ఆర్ఎంపీ గా చేసి ఎంబిబిఎస్ డాక్టర్ గా లంచం పెట్టి ఎంబీబీఎస్ సర్టిఫికెట్ తీసుకుంటున్న డాక్టర్లు
- ఇలాంటి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు వాపోతున్నారు
- చనిపోయిన వాళ్లకు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకొని ఇంటికి పంపిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు



మృతి చెందిన బాపట్ల హేమశ్రీ



మృతి చెందిన సంఘవి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24 (నిజం చెపుతాం)దేవుడు తర్వాత దేవుడు అంటే ఎవరో తెలుసా డాక్టర్ అంటారు అలాంటి డాక్టర్ అయ్యా నేను ప్రెగ్నెన్సీ ని డెలివరీ నాకు డేటు వచ్చింది అని డాక్టర్ దగ్గరికి వస్తే ప్రాణం తీసి బయట బయటకు పంపించిన డాక్టర్లు ఇది ఎక్కడో కాదండోయ్ మన నిర్మల్ జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రిలో జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు వివరాల్లోకి వెళ్తే లక్ష్మణ్ చందా మండల్ మల్లాపూర్ గ్రామానికి చెందిన బాపట్ల హేమశ్రీ భర్త అరుణ్ కుమార్ గత నెల 20/04/2025 నాడు నిర్మల్ కు చెందిన సాయి బాలాజీ హాస్పిటల్ లో డెలివరీ కోసం ఉదయం 7 గంటలకు జాయిన్ అవ్వడం జరిగింది ఈ యొక్క బాపట్ల హేమశ్రీని హాస్పిటల్ యాజమాన్యం పట్టించుకోకుండా ఎలాంటి అబ్జర్వేషన్ లేకుండా ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా ఆపరేషన్ థియేటర్లోకి తీసుకుపోవడం జరిగింది పదినిమిషాల లోపు పుట్టిన బాబును తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు ఆపరేషన్ చేసే సమయంలో ఏమి జరిగిందో కుటుంబ సభ్యులకు చెప్పలేకపోయారు తరువాత రూమ్ లోకి తీసుకువచ్చి హేమశ్రీ కి బీపీ లో అయిందని డాక్టర్లు చెప్పారు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలు అయిన తర్వాత అమ్మాయికి హార్ట్ వచ్చింది అని డాక్టర్లు తెలపడం జరిగింది సాయి బాలాజీ హాస్పిటల్ నుండి ఆదిత్య హాస్పిటల్ కు ఐ సి యు లోకి తరలించడంతో అక్కడ ఒక 10 నిమిషాలు మాత్రమే ఉంచుకొని తర్వాత నిజామాబాద్ తరలించమని ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ చెప్పాడు డాక్టర్ చెప్పిన తర్వాత హేమశ్రీని నిజాంబాద్ కు తరలించారు అక్కడ డాక్టర్లు గంటలోపే హేమ శ్రీ ప్రాణం పోవడం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపారు చనిపోయిన హేమశ్రీని మల్లాపూర్ గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు యొక్క సంఘటన జరగకముందే మరియొక సంఘటన నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది అదే గ్రామానికి చెందిన సునిగల సంఘవి 24 సంవత్సరాలు భర్త కర్తల రవి ఈనెల 19.05.2025 నాడు రవి హాస్పిటల్ కు తీసుకురావడం జరిగింది డాక్టర్ కిరణ్ వచ్చి సంఘవికి ఆపరేషన్ చేయడం జరిగింది అనంతరం ఆమెకు బిపి అండ్ హార్ట్ కొట్టుకోవడం లేదని నిజాంబాద్ కు తీసుకువెళ్లండి అని డాక్టర్ కిరణ్ వెల్లడించారు అయితే సార్ ఎక్కడికి తీసుకు వెళ్లాలని డాక్టర్ని అడగగా డాక్టర్ మనోరమ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళను అని చెప్పారు నిజాంబాద్ కు తీసుకువెళ్లిన తర్వాత ఎలాంటి వైద్యం చేయకుండా వెంటిలేషన్ పైపువేసి దాదాపు లక్ష రూపాయలు కట్టించుకున్నారు అయితే ఈ నెల 22.05.2025 నాడు సునీగల సంఘవి మరణించడం జరిగింది సునిగల సంఘవి భర్త కర్తల రవి వీరికి ఇద్దరు కుమారులు కలరు ఒక కుమారుడు రెండు సంవత్సరాలు మరియు ఒక కుమారుడు రెండు నెలల బాలుడు కలడు సంఘవి మృతదేహాన్ని సంఘాలు వచ్చి మృతదేహాన్ని రోడ్డుపై పండుకోబెట్టి ధర్నా నిర్వహించినా కూడా డాక్టర్లకు చీమకుట్టినంత కూడా నొప్పి లేదు అయితే చనిపోయిన వాళ్లకు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకొని ఇంటికి పంపిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు ఇప్పటికైనా డీఎంహెచ్వో స్పందించి ఇలాంటి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆ యొక్క రెండు కుటుంబ సభ్యులు తెలిపారు

## ప్రతీ రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి !






జన్నారం, మే 24, (నిజం చెపుతాం న్యూస్): పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతీ రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కవ్వాల్ క్లస్టర్ ఏఈఓ అక్రమ్ సూచించారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం కవ్వాల్ క్లస్టర్ లోని కామన్ పల్లి గ్రామంలో గల గ్రా మ ప ం చా య తీ కార్యలయంలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని దాదాపు 50 మంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇస్లావత్ కరుణ, గ్రామ రైతులు ముల్కల్ల కాంతారావు,తేజావత్ భరత్,జునుగురు రాజన్న,కామెర పోచయ్య,పసుల రాజన్న,జాడి దుర్గయ్య,దుర్గం రాజయ్య,పసుల పోష%శీ%, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి - లోలం శ్యాంసుందర్



లోకేశ్వరం, మే 24 (నిజం చెపుతాం ) ముధోల్ నియోజకవర్గంలో అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని తక్షణం అధికారులు చొరవ తీసుకొని లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ శనివారం డిమాండ్ చేశారు. ఇలానే ఇంకా తాత్సారం చేస్తే నియోజకవర్గంలోని రైతులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

## పంట కోత కోసి రెండు నెలలు అవుతున్న కొనుగోలు పూర్తికాలేదు





లోకేశ్వరం, మే 24 ( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని ఆయా గ్రామం పంట కోత కోసి రెండు నెలలు పూర్తి అయిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఇంకా అలాగే ఉంది. గత నాలుగు రోజుల నుండి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దవుతుంది. ఒక్కోచోట ధాన్యం మొలకెత్తుతుంది. ఒక్కోచోట నీటి ప్రవాహానికి ధాన్యం కొట్టుకుపోతుంది. అయినా పట్టించుకునే అధికారులు లేరు. తక్షణమే వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశాలు చేసిన పట్టించుకునే నాధులే లేరు." రైతే- రాజు, రైతు లేకుంటే రాజ్యం లేదు" అంటూ ఎన్నో సూక్తులు చెబుతున్న నాయకులు వారి జాడ కనబడటం లేదు. రైతు పై జాలి చూపే నాయకులే కనబడుతున్నారు కానీ వారి సమస్యలకు పరిష్కారం చూసే నాయకులు కరువైపోయారు. ఆరుకాలం కష్టపడిన పంట చేతికి వచ్చిన తరువాత ఇలా నష్టపోవడం వలన రైతన్నలు బాధపడుతున్నారు. ఇప్పటికైనా చొరవ చూపి ధాన్యాన్ని వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# గిరిజనేతర రైతులను ఇబ్బందులు పెట్టొద్దు...

- గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములపై ఆటంకాలు పెట్టొద్దు
- గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి అటవీశాఖ వెంటనే అనుమతులు ఇవ్వాలి
- ఏ శాఖలైన పనిచేసేవి ప్రజల సౌకర్యాల కోసమే
- గిరిజనేతరులకు న్యాయం జరిగేలా మంత్రులతో సంప్రదింపులు చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24(నిజం చెపుతాం)అటవీ అనుమతులపై రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రుల అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి వర్కులకు సంబంధించిన అటవీ అనుమతుల ఇబ్బందులపై రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు అటవీ శాఖ మంత్రులు అలాగే అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ పీసీసీఎఫ్ డా. సువర్ణ గార్ల అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, సీసీఎఫ్, డిఎఫ్ఓ లతో హైదరాబాద్ సెక్రటరియేట్ లో జరిగిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలో అనేకమైన గిరిజన గ్రామాలకు రోడ్లు కేవలం అటవీ అనుమతుల కొరకు నిలిచిపోయాయని అక్కడి ఆదివాసీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా నియోజకవర్గంలో అతిముఖ్యమైన రోడ్లు బరంపూర్ - మోర ఓడి, సిరిచేల్మా - పెంబి, భూతాయి - డెడ్రా, గిరిజాయి - మాన్నూర్, మోహద, వెంకటపూర్ - కుంటాల, పీచర, బొందిడి - రెంగన్ వాడి, ఈస్పూర్ - గోండు గూడ, గుత్పల - ఏసుగుడ, చినమియా తాండ, బాబ్జి పెట్, జాకీర్ గూడ, గోవింద్ పూర్, నాగ మాల్యల్, రాంపూర్ రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై తాను గతంలో అసెంబ్లీలో సైతం ప్రస్తావించడం జరిగిందని కాబట్టి వాటిని వెంటనే అటవీ అనుమతులు ఇవ్వాలని మంత్రులతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సంప్రదింపులు జరిపారు. అదేవిధంగా తన నియోజకవర్గంలో గిరిజనేతర (ఎస్సి, బిసి, మైనార్టీ) పోడు రైతులకు అటవీ అధికారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని గిరిజనేతర రైతులు సాగు చేస్తున్న పోడు భూములపై ఎలాంటి ఆటంకాలు కల్పిచ్చొద్దని అటవీశాఖ మంత్రి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పోడు భూముల సర్వే పూర్తి చేసిందని గిరిజనేతరుల సమస్యలు సైతం పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పోడు భూముల పట్టాలు అందజేయాలని ఇరు మంత్రులు సీతక్కకి కొండ సురేఖ ని ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కోరారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కోరిన విధంగా గిరిజనేతరులను ఇబ్బందులు పెట్టబోమని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రులు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కనువిందు చేసిన జింకలు!!



జన్నారం, మే 24, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని ఇందన్ పల్లి అటవీ రేంజ్ లో సంచరిస్తున్న జింకలు పర్యాటకులకు కనువిందు చేశాయి.భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అడవిలో ఉన్న జింకలు శనివారం ఉదయం ప్రధాన రహదారి వైపు వచ్చాయి.అడవి పచ్చదనంగా మారడం,గ్రాసం అందుబాటులో ఉండటంతో జింకలు ప్రధాన రహదారికి ఇరువైపుల సంచరించాయి. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న పర్యాటకులు వాహనదారులు సంతోషానికి గురయ్యారు. చాలా రోజుల తర్వాత జింకలను చూశామని వారు అన్నారు.

## పంచాయతీరాజ్, ఆర్- బీ శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీ శాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది



- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24 (నిజం చెపుతాం)ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పంచాయతీరాజ్, ఆర్%ఐ%బీ శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీ శాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు శనివారం హైదరాబాద్ సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సీసీఎఫ్‌లు, డీఎఫ్‌ఓలు, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు పటేల్, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్‌లు మాట్లాడారు. అటవీ అనుమతులు ఆలస్యమవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అధికారుల నివేదికలు, ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రులు, సమస్యను త్వరగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించారు.

## రేపటి జిపిఓ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి.




- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24(నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలో రేపు నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల నియామక పరీక్షకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చాణక్య హై స్కూల్ (రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో) లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెల్‌ఫోన్ సహా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ వేడుకలు





**- నేరడిగొండ మండల కేంద్రంలో ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు**
**- దేవుని ప్రజల చల్లని దీవెనలు మహేష్ కుమార్ గౌడ్ అన్న పై ఉండాలి : బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి (నిజం చెపుతాం ప్రతినిధి ): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నేరడిగొండ క్యాంప్ కార్యాలయంలో నేరడిగోండ మండల కన్వీనర్ ఆడే వసంత్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనీకి ముఖ్యఅతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరై మొదటగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ జనహృదయనేత మహేష్ కుమార్ గౌడ్ నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీకోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీ బలోపేతం కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్టు వంటి మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియార్ నాయకులు ఏలేటి రాజు రెడ్డి మండల మైనారిటీ చైర్మన్ వకీల్ బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి నేరడిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీరా సింగ్ నాయకులు, పాల శంకర్ కుంట శంకర్ పెద్దా రెడ్డి రామ్ జాదవ్ నారాయణ రెడ్డి అయుబ్, కపిల్ ప్రకాశ్ అశోక్ గజ్జెల అశోక్ యువ నాయకులు ఎండి సద్దాం ముక్తార్ తదితరులు పాల్గొనారు

# నర్సాపూర్ జి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే సెంటర్ ప్రారంబించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24 (నిజం చెపుతానర్సాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎక్స్‌రే సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థానికంగా ఉన్న ఈ హాస్పిటల్ ను గత ప్రభుత్వం 50పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలో మాత్రం చేపట్టలేకపోయిందని అన్నారు. కనీస వసతులు, సిబ్బంది కొరత తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత మేరకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.



# చదువు అందరికి చేరాలి

తలమడుగు మే 24 ( నిజం చెపుతాం ప్రతినిధి) : తలమడుగు మండల కేంద్రంలో నీ స్టానిక రైతు వేదికలో అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీఓ శేకేర్ మాట్లాడుతూ స్వయం సహాక సంఘాల సభ్యులు ఎవరైతే నిరక్షరాస్యత ఉండి చదువుకోలేక పోతున్నారో అటువంటి సభ్యులను సభ్యులను గుర్తించాలని ఆలా గుర్తించిన సభ్యులకు అక్షర జ్ఞానాన్ని అందించాలని అలాగే పదవ తరగతి చదువుకొని మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి అదేవిధంగా 16 సంవత్సరాలు పై బడిన వారిని గుర్తించి వారిని ఓపెన్ స్కూల్ లో చేర్పించడం లేదా ఇంటర్ చదివి ఫెయిల్ అయినవారిని గుర్తించి వారికి పరీక్ష రాయించేలా అవగాహనా కల్పిస్తూ అలాగే వారికీ అవసరం అయినా సౌకర్యాలు ఆయా స్థాయి అధికారులు కల్పించే విధంగా చొరవ చూపాలని తెలిపారు అదే విధంగా అర్హులైన వాలంటరీస్ కు ఉల్లాస్ యాప్ శిక్షణ గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో




అధికారులు పంచాయతీ సెక్రటరీలు ఐకెపి ఏపీఎం శేకేర్ సీసీలు అంగన్వాడీ టీచర్ లు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రిని అవమానిస్తే సహించేది లేదు

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24(నిజం చెపుతాం)ఇటీవల తెలంగాణ భవన్ హైదరాబాద్ లో నిర్మల్ జిల్లా బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్థానిక మాజీ మంత్రి గురించి అవహేళన గా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ ముక్తార్తమ పార్టీ రోజుకో సంక్షోభంలో చిక్కుకుంటున్న తరుణంలో ఉన్న కొద్దిమంది నాయకులను ఆకట్టుకోవడానికోసం మాజీ మంత్రిని అవమానిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది.తన బావ హరీష్ రావు ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అని, సోదరి కూడా వేరు కుంపటి కి ప్రయత్నాలు చేస్తున్నసందర్భంలో అభద్రత భావంలో ఉన్న కేటీఆర్ తన కుటుంబ సభ్యులను అనవలసిన మాటలను,ఇతర నాయకులకు ఆపాదించడం తప్పు.ఇంద్రకరణ్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినపుడు నీకు రాజకీయ ఓనమాలు కూడా తెలియవు.పెద్ద నాయకులను విమర్శిస్తే పెద్ద నాయకుడు అయితవని అనుకోవడం నీ తెలివి తక్కువ తననికి నిదర్శనం.మీ అయ్య టిఆర్ఎస్ పార్టీ స్థాపించక ముందే తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యే లను ఏకతాటిపైకి తీసుకొచ్చి హస్తినకు తీసుకెళ్లి తెలంగాణ అవశ్యకతను తెలియచేసిన నాయకుడు.మళ్ళీ దశ ఉద్యమంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపిన నాయకుడి గురించి చిల్లర మాటలు మానుకోవాలని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

మాడ్గుల మే 24 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి 39 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా శనివారం మాజీ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి శనివారం మంజూరు పత్రాలను అందజేశారు.అదేవిధంగా ఆర్కపల్లిలో మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య,కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు కళ్ళు తిరుపతిరెడ్డిలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కొల్కులపల్లిలో తాజా మాజీ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డిలు,మండల ఇన్ చార్జి అభివృద్ధి అధికారి వేజన్న, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బి అశోక్ రెడ్డి, కొత్త మల్లయ్య గౌడ్ ఆర్కపల్లిలో ఆనంద్,



మల్లేష్,వెంకటేష్ ,సైదమ్మ, వెంకటమ్మ, మహేందర్, శ్రీను, పంచాయతీ కార్యదర్శి భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో నిజమైన అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేయాలి

**- ఒకటికి పది సార్లు పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
**- ఎంపికలో గానీ పంపిణీలో గాని**
**- ఎక్కడ ఏ చిన్న తప్పులు జరిగిన అధికారులపై**
**- కేంద్ర మరియు రాష్ట్ర బిసి కమిషన్ వారికి ఫిర్యాదు చేస్తాం**
**- ఎ ఒక్క నిరుపేద నిరుద్యోగులకుఅన్యాయం జరిగితే సహించేది లేదు**
**- నిర్మల్ జిల్లా బిసి సంక్షేమసంఘం గౌరవాధ్యక్షులు - డా.ఉప్పు.కృష్ణంరాజు అధ్యక్షులుఎంబడి .చంద్రశేఖర్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 24(నిజం చెపుతాం) నిర్మల్: రాజీవ్ యువ వికాసం పథకం లో నిజమైన అర్హులైన వారందరికీ బిసి రుణాలు మంజూరు చేయాలని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డా. ఉప్పు.కృష్ణంరాజు అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ లు అన్నారు శనివారం వారు ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు ఒకటికి పది సార్లు పూర్తి స్థాయిలో పరిశీలన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చెయ్యాలని ఎ ఒక్క నిరుపేద నిరుద్యోగికి అన్యాయం జరగకుండా చూడాలని కోరారు మరో వైపు రుణాల ఎంపిక పంపిణీలో ఎక్కడ ఏ చిన్న తప్పులు జరిగిన సంబంధిత అధికారుల పై కేంద్ర మరియు రాష్ట్ర బిసి కమిషన్ వారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు

# బాధిత కుటుంబానికి ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ భరోసా.

శేరిలింగంపల్లి, మే 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఆత్యహత్యాయత్నం. అండగా నిలిచిన స్వచ్ఛంద సంస్థ. దాతలు ముందుకు రావాలని విన్నపం. భర్త వెన్నుముకకు తీవ్ర గాయమై.. పనిచేయలేకపోతున్నాడు. భార్యకు ఒకటే కిడ్నీ ఉండి, అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. కుమారుడికి సైతం రెండు సర్జరీలు జరిగాయి. ఇలా.. సమస్యల వలయంలో చిక్కుకుపోవడంతో, ఆత్మహత్యనే దిక్కు అనుకున్న కుటుంబాన్ని ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆదుకుంది. బతకలేమని పరిస్థితి నుంచి వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు చేపట్టింది. వివరాల్లోకి వెళితే.. సంతోష్, ప్రియాంక అనే దంపతులు కొద్ది రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు వేధిస్తుండటంతో, బంధువులు సైతం పట్టించులేని పరిస్థితి. గత మూడు నెలలుగా ఇంటి అద్దె, కరెంట్ బిల్లు కూడా చెల్లిద్దామన్న డబ్బులు లేకపోవడంతో ఆత్మహత్యాయత్నం చేద్దామని భావించారు. ఈ విషయం, ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులకు తెలియడంతో హుటాహుటిన ఆ కుటుంబం వద్దకు వెళ్లారు. సంస్థ తరపున చెక్కు అందజేసి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతేగాకుండా, జీవనోపాధి కోసం ఏదైనా చిరు వ్యాపారం పెట్టించేలా చూస్తామని భరోసానిచ్చారు. దాతలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి, బాధిత కుటుంబాన్ని పెద్ద మనసుతో ఆదుకునేందుకు చేతులు కలపాలని ట్రూ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో



ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల కార్తిక్ యాదవ్, ట్రెజరర్ కంది లోకేష్ , సభ్యులు మొత్త రాజేంద్రప్రసాద్, సాయి, నాని పాల్గొన్నారుసహాయం చేయాలనుకున్న వారు

Priyanka adelli
IFSC. ICICOOADRSH..
A/c no..100120051377710.
The Adarsh co.op.urban bank. jeedimetla.hyd.
9640317586.
Phone pay.
Google pay.

# నూతన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మే 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల శిల్పావ్యాలీ లో రూ. కోటి అరవై లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే (300%ఎఎ% డి ఐ ఏ రసీసీ ఎన్ పి3 క్లాస్ సేవర్ లైన్) డ్రైనేజీ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఎసీ చైర్మెన్ అరేఖపూడి గాంధీ గారితో కలిసి శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు పునరావృతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి డీజీమ్, మేనేజర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సత్యనారాయణ, శిల్పా వ్యాలీ మేనేజంగ్ కమిటీ ప్రెసిడెంట్ సిధార్థ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వాతి రెడ్డి, సెక్రటరీ



భవాని, జాయింట్ సెక్రటరీ శివ రెడ్డి, ట్రెజరర్ విజయ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పద్మావతి, రమాకాంత్, సూర్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, అంకమ్మ చౌదరి, శ్రీకర్ రెడ్డి, శివ, విష్ణువర్ధన్, చిరంజీవి, సెంట్రల్ పార్క్ ఫేస్– 2 జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి, కృష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, శశాంక్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

**- మండల విద్యాధికారి సర్దార్ నాయక్..**

మాడ్గుల మే 24(నిజం చెపుతాం): విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని మాడ్గుల మండల విద్యాధికారి సర్దార్ నాయక్ అన్నారు.మండల కేంద్రమైన మాడ్గుల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5రోజుల పాటు ఉపాధ్యాయులకు నిర్వహించిన వృత్యంతర శిక్షణ కార్యక్రమంహవిజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణ కార్యక్రమానికి మండలం నుంచి 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యారంగంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు వినూత్నంగా బోధించాలనే ఆలోచనతో ప్రభుత్వం తలపెట్టిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే మిన్న అనే విధంగా ఉపాధ్యాయులు తమ విధులను నిర్వహించాలని విద్యాధికారి ఉపాధ్యాయులకు సూచించారు.ఈ




కార్యక్రమంలో సిఆర్పిలు గణేష్,నవీన్, ఆంజనేయులు,యాదమ్మ,కవిత,వెంకటాదేవి,స్వప్న,వసుంధర,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుదర్శన్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

మాడ్గుల మే 24 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామంలో అభయ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా శనివారం వేద పండితులతో అభయాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం,నవగ్రహ పూజ,పూర్ణాహుతి,సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగినట్లు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు,ఆలయ పూజారి తిరుమల నరసింహ చార్యులు, గ్రామ పెద్దలు యువకులు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు అందుగుల వెంకటయ్య ప్రజాపతి,దామర్ల వెంకటయ్య ప్రజాపతి,దామర్ల శ్రీరాములు, దామర్ల కాశీనాథ్,ఊరే కృష్ణయ్య,మారుపాకుల పెంటయ్య,ముచ్చర్ల వెంకటయ్య,జగదీశ్వర చారి, మారుపాకుల



రమేష్, అందుగుల గోపాలు,మల్లేష్, నిరంజన్,రుద్రాక్షల రవి, కొండలు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమూల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 24 (నిజం చెబుతాం )ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండీ.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ₹500000/- రూపాయలు మంజూరు చేయించి, శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమం లో



కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ ,ఈగ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

# సిహెచ్ కాలనీలో గల ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా పరిశీలించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్





అంబర్పేట్:మే 24( నిజం చెబుతాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్స్ కి అందుతున్నటువంటి వైద్య సేవలను పరిశీలించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేషెంట్స్ పట్ల డాక్టర్లు,నర్సులు అందిస్తున్నటువంటి వైద్య సేవలు చాలా మెరుగ్గా ఉన్నాయని తెలియజేశారు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ లి కృషితో ప్రభుత్వ ఆసుపత్రి విస్తరణలో భాగంగా 50 పడకలతో నూతనంగా నిర్మించేందుకు 5 కోట్ల రూపాయలు మంజూరైనప్పటికీ,ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు జరగడంలేదని,అంబర్ పెట్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, త్వరలోనే వైద్య ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి పనులు ప్రారంభించాలని,డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దాక్షాయిని, వైద్యులు నాగశ్రీ, సంధ్య,శ్వేత సంతోష్,శ్రీమునిహ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ రఫిక్,సూరజ్ ముదిరాజ్, అన్వేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 24 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం జగన్నాథ్ పూర్ చౌరస్తా వద్ద అమర్ శివకుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన విఘ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మనుర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేష్, ప్రశాంత్ సాగర్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.




# మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసిన నీలోఫర్, పెట్ల బురుజు ఆస్పత్రులు సూపరింటెండెంట్లు డాక్టర్లు విజయ్ కుమార్, జయ...

గండిపేట్, మే 24 (నిజం చెపుతాం): రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను నిలోఫర్ ఆసుపత్రి సూపరి%శీ%టెండెంట్ గా డా. విజయ్ కుమార్, పెట్ల బుర్జ్ ఆసుపత్రి సూపరి%శీ%టెండెంట్ డా. జయ గార్లు నూతనంగా నియమితులైన సందర్భంగా హైదరాబాద్ లోని ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ డా. విజయ్ కుమార్, డా. జయ గార్ల ను అభినందించారు. ఎంతో ప్రతిష్టాత్మక నిలోఫర్ , ప్లేట్ల బుర్జ్ ఆసుపత్రులలో సేవాభావం తో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు.





# ఫైన్ ఆర్ట్స్ స్కూల్ కు ఎంపికైన నిజాంసాగర్ విద్యార్థి, సన్మానించిన ఉపాధ్యాయులు..

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం (నిజం న్యూస్) మే24మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ గురుకుల పాఠశాలకు ఎంపికైన శ్రీసాయి హై స్కూల్ విద్యార్థిని మంగ నిరంజన్ ను పాఠశాల కరస్పాండెంట్ భార్గవ్, %వీజూ% లు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్ లు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మే 12 న జరిగిన 1:10 స్క్రీనింగ్ టెస్ట్ లో నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామానికి చెందిన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరచి 95/100 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలువడం గర్వకారణమని పొగిడారు. అనంతరం విద్యార్థిని అభినందిస్తూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, %జవ్రా%లు పాల్గొన్నారు.



# 4.72 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 24( నిజం చెబుతాం ) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని భక్షిగూడ కృష్ణనగర్ కాలనీలలో 33 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్



డీజీఎం సతీష్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, బాలయ్య గౌడ్, చారి, అంజయ్య గౌడ్, నవీన్ గౌడ్, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, రత్నమాల, ఎల్లప్ప, మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, కిరణ్ మరియు కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అహోబిలం మఠం దర్శించుకున్న ప్రముఖ చిత్రదర్శకులు త్రినాథ్ రావు నక్కిన, యువరాజకీయ నేత గడ్డం రవి కుమార్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 24 ( నిజం చెపుతాం)సినిమా చూపిస్తా మామా', 'నేను లోకల్', 'ధమాకా' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన, యువరాజకీయ నేత, వ్యాపారవేత్త గడ్డం రవి కుమార్ అహోబిలం మఠాన్ని దర్శించి శ్రీ జ్వాలా నరసింహ స్వామి వారిని దర్శించుకొని స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా త్రినాథ్ రావు మాట్లాడుతూనరసింహ స్వామిని దర్శించుకోవడం మనసుకు ప్రశాంతతను కలిగించింది. ఇక్కడి స్థలపురాణం తెలుసుకోవడం చాలా ఆనందంగా అనిపించింది" అన్నారు. గడ్డం రవి కుమార్ మాట్లాడుతూ"ఎగువ అహోబిలం, దిగువ అహోబిలం రెండింటినీ దర్శించుకొని స్వామివారి కృపకు పాత్రులవడం చాలా గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. దిగువ అహోబిలంలో ప్రధాన అర్చకులు సంప్రదాయ



మంత్రోచ్చారణలతో ఇచ్చిన ఆశీర్వచనం మాకెంతో ఆనందం కలిగించింది" అన్నారు. వీరితో పాటు వై.వి.రెడ్డి, బిజినెస్ మాన్ కథలు రాజేష్ రచయిత విక్రాంత్ శ్రీనివాస్ కూడా స్వామిని దర్శించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రాఘవేంద్ర నగర్ లో 35 లక్షల తో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 24 (నిజం చెపుతా%శీ%)రాఘవేంద్ర నగర్ అల్ అక్సా మసీదు రోడ్డు అలాగే చర్చ్ రోడ్డు లో కొత్తగా 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు చాలాకాలంగా పరిష్కారం గానీ భూగర్భ డ్రైనేజీ మస్యను అలాగే మంచినీటి సమస్యలను పరిష్కరించి ఈరోజు రోడ్డు కూడా మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా కార్పొరేటర్ ను ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ ఏఈ కీర్తి వినీత్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మల్లేష్ యాదవ్ కట్ట బుచ్చన్న



గౌడ్ ప్రీతి రెడ్డి యాదగిరి రాజబాబు రామ్ చందర్ గణేష్ సుగుణాకర్ రావు అజ్మీరి శ్రీనివాస్ సంపత్ యాదవ్ జయరాజ్ ఓబీడ్ ఫైజ్ చంద్రశేఖర్ హరి ప్రసాద్ కుమార్ యాకి అలక్స మసీదు పెద్దలు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# ఆపరేషన్ సింధూర్, తిరంగా యాత్ర





**- యాత్రలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,**

**- బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ - శాసనసభ్యులు,ఎన్విఎస్ఎస్ ప్రభాకర్,**

**- ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 24 (నిజం చెబుతాం)ఆపరేషన్ సిందూర్తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్యసాహసాలను కీర్తిస్తూ.. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గంలోనే మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్లో నిర్వహించబడిన 'తిరంగా యాత్ర'లో పాల్గొన్న మల్కాజ్గిరి బిజెపి ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యే శ్రీ బేతి సుభాష్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు కాటపల్లి జనార్దన్ రెడ్డి , ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడురి శ్రీనివాస్ , బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి,,బీజేపీ రాష్ట్ర నాయకులు గోరిగే కృష్ణ , ఓబీసీ మోర్చా ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలక్రిష్ణ గౌడ్ ,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , ఉప్పల్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఎల్లగొని ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఈ యాత్రలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# రేపే ఎగ్జామ్.. జిల్లాలో నిషేధాజ్ఞలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 24 (నిజం చెపుతాం):- టీజీ -డిఈఈసీఈటీ -2025 నిర్వహణ కోసం నిజామాబాద్ డివిజన్లో పరీక్షా కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు సీపీ సాయి చైతన్య తెలిపారు. ఈ నెల 25వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా నిషేధాజ్ఞలు విధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సీపీ పేర్కొన్నారు.

# మహిళా శక్తికి నిదర్శనం అహల్య బాయి: ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 24 (నిజం చెపుతాం):-మహిళా శక్తికి నిదర్శనం అహల్య బాయి హెూల్కర్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అహల్య బాయి జయంతి ఉత్సవాల సందర్భంగా నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

# విఘ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 24 (నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం జగన్నాథ్ పూర్ చౌరస్తా వద్ద అమర్ శివకుమార్ న వా త్ న ం గా ఏర్పాటుచేసిన విఘ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రా రం భో త్స వ కార్యక్రమానికి శనివారం హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపిటిసి ముజామిల్, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేష్, ప్రశాంత్ సాగర్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# ఆల్పహారం పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 24 (నిజం చెపుతాం):- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యములో 250 మందికి అల్పహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, సీటీ మైనారిటీ అధ్యక్షులు ఏజాజ్, కాంగ్రెస్ నాయకులు బీ. ఎల్ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఆదిత్య పాటిల్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసమే ఎమ్మెల్సీ కవిత లేఖ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 24 (నిజం చెపుతాం):-ఎమ్మెల్సీ కవిత కేసీఆర్ కు రాసిన లేఖను తాము సమర్థిస్తున్నామని నిజామాబాద్ జిల్లా రూరల్ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడూరు. కవిత బీఆర్ ఎస్ పటిష్టత కోసం ఎంతో కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక పాలన పై ప్రశ్నిస్తున్నారని తెలిపారు.

# అర్హులైన బహు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఎంపిక ప్రోసిడింగ్ పత్రాలు అందివ్వాలని

**- అర్హులైన బహు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఎంపిక ప్రోసిడింగ్ పత్రాలు అందివ్వాలనినారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 24(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ రాజీవ్ యువ వికాస్ పథకంలోని లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలని నారాయణఖే నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు,గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ అర్హులైన బహు నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపిక ప్రక్రియ ను తొందరగా పూర్తి చేసి ప్రోసిడింగ్ పత్రాలను అందివ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద నిరుద్యోగ యువకుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఎంపిక ప్రక్రియను లబ్ధిదారులకు పథకాలను అందివ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు సతీష్ చంద్ర తివారీ,సత్యనారాయణ,నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, నగల్ గిద్ద మండల ఎంపీడీవో మహేష్ కులకర్ణి, మనుర్ మండల ఇంచార్జీ ఎంపీడీవో హైమద్ హుస్సేన్ ,కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు, సిర్గాపూర్ ఎంపీడీవో మల్హార్ నాయక్,కంగ్టి ఎంపీడీవో సత్యయ్య, నిజాంపేట్ మండల ఎంపీడీవో సంగ్రామ్ శంకరంపేట్ మండల సూపరింటెంట్ గారు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల మే 24 (నిజం చెపుతాం)ఉప్పల్ మండల కేంద్రం లోని ఉ పాధ్యాయుల శిక్షణ కేంద్రం జడ్పి హెచ్ ఎస్ ఉప్పల్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరై మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తిపరమైన శిక్షణను అందుకొని మన ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు తన వంతుగా ఎలాంటి సహాయమైనా ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చే పేద విద్యార్థులకు వారి తల్లి దండ్రుల ఆరోగ్య విషయాల పట్ల ఏ విషయానికైనా సహాయం అందించడానికి ముందుంటానని తెలియజేశారు ఎవరైనా పేద విద్యార్థులు ఎంబిబిఎస్ చదువుకోవాలని తన వద్దకు వస్తే వారికి ఆర్థిక సహాయం అందిస్తానని ప్రభుత్వ పాఠశాలలు మన మండలంలో ఏ పాఠశాలకి ఏ అవసరం వచ్చినా మౌలిక వసతులు తీర్చడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని వివిధ పాఠశాలల అభివృద్ధికి విద్యాశాఖ అధికారుల తోటి కూడా తరచుగా సంప్రదించడం జరుగుతుందని తెలియజేశారు అలాగే మండలంలోని కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి విద్యా వాలంటీర్లను కూడా అందించడం జరుగుతుందని తెలియజేశారు ఉ పాధ్యాయులు వేసవి సెలవులలో కూడా సొంత అవసరాలను మానుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించడం కోసం ఇలా వేసవిలో కూడా శిక్షణను తీసుకుంటున్నందుకు ఉపాధ్యాయులందరినీ అభినందించడం జరిగింది. మీరు రేపు నేర్చుకున్న అంశాలన్నింటినీ మన పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి యొక్క భవిష్యత్తుకు పునాదులు వేస్తారని ఆశిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పల్ మండల విద్యాధికారి రామారావు ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాఠశాలలకు ఎమ్మెల్యే తన యొక్క సహాయం సహకారాల అందించడానికి ముందుకు వచ్చినందుకు వారికి మండల విద్యాశాఖ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్లు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో అండ



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 24(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజక వర్గం కల్హేర్ మండల పరిధిలోని గుర్రపు భాగ్యలక్ష్మి గారి సీఎంఆర్ఎఫ్ 56000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే గారి స్థానిక నివాస గృహంలో శనివారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు రమేష్ చౌహాన్,గుర్రపు బాల్ రాజు,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు ఏర్పాటు చేయండి.

**- తాసిల్దార్ మల్లయ్య కు వినతిపత్రం**



అల్లాదుర్గం మే 24 (నిజం చెప్తాం)అల్లాదుర్గం. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు ఏర్పాటు చేసేలా చూడాలని కోరుతూ శనివారం అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కె బ్రహ్మం. తాసిల్దార్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం , తడసి ముద్దయి.. మొలకలు వస్తు. రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ప్రభుత్వ గోదాములు గిడ్డంగులు లేక, ఆరుగాలం పండించిన ధాన్యాన్ని వర్షం రూపంలో.. నష్టం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ఆస్కారం ఉందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.వడ్ల కొనుగోలు. డబ్బులు చెల్లింపులు జాప్యం లేకుండా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలో ప్రభుత్వ గోదాములు, గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు హనుమ నాయక్,, పరుశురాం. తదితరులున్నారు.

# సీఎం కిసాన్ డిజిటల్ కార్డు పథకం పరిశీలన



పాలేరు, మే 24 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు రామ్ సాయం రఘురామిరెడ్డి విచ్చేసి గ్రామపంచాయతీ ఆఫీసులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సీఎం కిసాన్ డిజిటల్ కార్డు పథకం పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎ.ఇ.వో, మండల నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, గ్రామ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, మరియు గ్రామ ప్రజలు రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు...

**- రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారు.**






నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 24 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం అమ్మిరెడ్డి పల్లీ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్, మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్. నాగేశ్వరి న్యాయ విజ్ఞాన సదస్సు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ లు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే అని ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల పొందవచ్చుఅన్నారు. చిన్న పిల్లలకు 18 సంవత్సరాలు నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని ఇది చట్టరీత్య నేరమని అన్నారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, ఓల్డ్ ఏజ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అలాగే ప్రీ లిటిగేషన్ కేసుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వరి, పంచాయత్ సెక్రటరీస్ మహేష్ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతయ్య, పార లీగల్ వాలంటీర్స్ కె. యాదమ్మ, పి. లక్ష్మి , గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన గురజాల గోపి**

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంతెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదేశానుసారం, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గురజాల గోపి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురజాల గోపి మాట్లాడుతూ, "మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అధిష్ఠించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి నూరుద్దీన్, ఎండి షరీఫ్,పింగళి మాధవరెడ్డి, మహిళా నాయకులు పూనెం సరోజ, కోరి శ్యామల, రేణుక, సౌజన్య, రమ, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

**- ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు**
**- తొమ్మిది ఎస్ .ఆర్. వోల్లో అదనపు సిబ్బంది,**
**- నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్**
**- వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు,**
**- నేడు రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**
**- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 24 (నిజం చెబుతాం)స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్కరణల ఫలితంగా ప్రజలకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు. అదనపు సిబ్బంది నియామకం,స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల , మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు.

**ప్రత్యేక పోర్టల్.....**

నిషేధిత జాబితాలోని ఆస్దులను ఎట్టి పరిస్దితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్ధను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు....**

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించడానికి ఆదివారం నాడు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ పరీక్షకు సంబంధించి దాదాపు ఐదు వేల మందికి పైగా హాజరవుతారని ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విఆర్‌వో, విఆర్‌ఏ వ్యవస్దను రద్దుచేసి గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్దను పటిష్టపరచడానికి గ్రామాలలో రెవెన్యూ సేవల పునరుద్దరణకు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగానే గతంలో విఆర్‌వో , విఆర్‌ఎలుగా పనిచేసిన వారిలో ఆసక్తి గల వారు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల, శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు





**- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ శ్రీరామ సహాయ రఘురాంరెడ్డి**

పాలేరు, మే 24 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో తేదీ. 24-05-2025 న పలు అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా నేలకొండపల్లి రైతు వేదక వద్ద అజయ్ తండా, తిరుమలాపురం గ్రామ ప్రజలకు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు. అనంతరం రైతులకు పచ్చి రొట్ట విత్తనాలు అంద చేశారు. మరియు జీళ్ళ చెరువు గ్రామంలో రోడ్డుకి ఇరుపక్కల డ్రైనేజీ శంకుస్థాపనలు, మరియు బుద్ధారం గ్రామంలో ఆరెకట్ల గురువయ్య ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాటామంతి కార్యక్రమం, గువ్వల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లిక్కి వీరబాబు కుమారుడు వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మరియు నేలకొండపల్లి మండల స్థాయిలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హొదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఇందరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**- ఎంపీ రఘురాం రెడ్డి**

పాలేరు, మే 24 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ శ్రీ రఘురాం రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన రైతులకు జీలుగులు ను అందజేశారు.ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారు. మా మండలానికి అదనంగా ఇళ్ల మంజూరులో రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారం విలువైనది. ఆయనకు మండల ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం," అని తెలిపారు. అలాగే, "ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా మద్దతు లభిస్తోంది. రైతులందరికీ త్వరలోనే బోనస్ అందుతుంది. ప్రభుత్వం వారిని అన్ని విధాలా రక్షిస్తూ ముందుకు



తీసుకెళ్తోంది," అని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వ పథకం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా అంబోజి సతీష్ కుప్పల నిరంజన్





చర్ల మే25(నిజం చెపుతాం)బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల యూత్ అధ్యక్షులుగా అంబోజి సతీష్, కార్యదర్శిగా కుప్పల నిరంజన్ ను నియమించారు.ఈ మేరకు శనివారం ఆ పార్టీ మండల కన్వీనర్ కో కన్వీనర్ దొడ్డి తాతారావు, ఐనవోలు పవన్ పేరిట పత్రిక ప్రకటన విడుదల చేశారు.పార్టీ కార్యకర్తల కోరిక మేరకు మొత్తం ఏడుగురు సభ్యులతో కూడిన యువ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.మండల బీసీ సెల్ కార్యదర్శిగా కెపా గణేష్ ను నియమించినట్లు తెలిపారు.నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పార్టి తమపై పెట్టిన



బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండ రామయ్య, సీనియర్ నాయకులు సత్యనారాయణ రాజు, సయ్యద్ అజీజ్,దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# వైరా నియోజకవర్గ కేంద్రంలో సింగరేణి సంస్థ సహకారంతో మెగా జాబ్ మేళా

**- ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

మే 24 (నిజం చెపుతాం వైరా ప్రతినిధి):మెగా జాబ్ మేళాను ప్రారంభించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి సింగరేణి సిఎండి రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్న 80 కార్పొరేట్ కంపెనీల నిర్వాహకులు 6000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్న కంపెనీ నిర్వాహకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క యువత తమ కాళ్ల మీద నిలబడే ప్రయత్నమే జాబ్ మేళానిరుద్యోగ యువతి, యువకులు వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలిగడిచిన రోజులు తిరిగిరావుకాంగ్రెస్ పార్టీ భాద్యతాయుతమైన పాలన చేస్తుంది ఇందిరమ్మ ప్రభుత్వంతెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాలు కోసం పదేళ్ళలో గ్రూప్1పరీక్షలు నిర్వహించలేదుఇందిరమ్మ ప్రభుత్వం రాగానే టిఎస్ పిఎస్ ని ప్రక్షాళన చేశాంగ్రూప్ వన్,గ్రూప్ 2వేసి ఉద్యోగాలు ఇచ్చాంస్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసంను 9వేల కోట్లు తో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నాంజూన్ 2ని ఉపాధి పత్రాలు అందిస్తాంసీతారామ ప్రాజెక్టుతో100 కోట్లతో రాజీవ్ కెనాల్ తో నీళ్ళని వైరా రిజర్వాయర్ కి అనుసంధానం చేశాం చిన్న నీటి బొట్టుని






వదలి పెట్టం రైతుల పొలాలకు మళ్ళీస్తాంఇందిరా సౌరగిరి వికాసం పేరుతో గిరిజన రైతులను వ్యవసాయం కోసం కృషిఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేశాం సన్న బియ్యం 90లక్షల కుటుంబాలకు ఇస్తున్నాంనిరుద్యోగ యువతీ యువకులు ఈ వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధిని పొందగలరు అని చెప్పడం జరిగింది.

# పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**- ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి**

పాలేరు, మే 24 ( నిజం చెపుతాం న్యూస్ ) అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాల్లో పర్యటించి పలు రోడ్డు విస్తరణ, పాఠశాల అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ముత్తగూడెం వద్ద రూ. 800 లక్షలతో తిరుమలాయపాలెం నుండి తాలేసు తాండ వరకు రోడ్డును రెండు వరసల రోడ్డు గా అభివృద్ధి, ఎన్ఎస్పీ కెనాల్ పై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు, ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాలలో రూ. 13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు, రూ. 1400 లక్షలతో పొన్నెకల్ నుండి పిట్టలవారిగూడెం రోడ్డు, రెండు వరసల రోడ్డుగా అభివృద్ధి పనులకు, కాచిరాజుగూడెం వద్ద రూ. 1900 లక్షలతో చింతపల్లి నుండి కాచిరాజుగుడెం వరకు రోడ్డును రెండు వరసల రహదారిగా అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఎం.వి. పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల



లబ్ధిదారులకు మంత్రి, మంజూరు పత్రాలు అందజేశారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అనారోగ్య కారణంగా రాలేని నిరుద్యోగుల రెజ్యూమ్స్ ను కంపెనీ వారికి అందించిన నరసింహారావు



మే 24 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముత్తినేని వెంకట నరసింహారావు ఆరోగ్యం బాగాలేక రానటువంటి చిమట సర్వేశ్వరరావు తానెం అనిల్ కుమార రెజ్యూమ్ లను కంపెనీ వాళ్ళతో మాట్లాడి ఐదు కంపెనీలకు ఇవ్వడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్- విజేతలకు బహుమతి అందజేత....

వెల్దండ( నిజం చెపుతాం )మే 24: వెల్దండ మండలం కుప్పగండ్ల లో మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. మొదటి విజేత- కుప్పగండ్ల టీంకు 20వేల రూపాయలు, ద్వితీయ విజేత- మేడిగడ్డ టీంకు పదివేల రూపాయలు, బహుమతులను అందజేశారు. మొక్తాల శేఖర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆటలోనైనా, జీవితంలోనైనా గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, రామకృష్ణ, దశరథం, అశోక్, మల్లేష్, సర్వేశ్వర్, సైదులు, విష్ణు, అన్వర్, జస్వంత్, శరత్, అజయ్, రియాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షనీయం ఆనందదాయకం

**- బీసీ బిడ్డకు వరం ప్రకటించిన, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**- స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ప్రకటించిన ప్రభుత్వం**
**- రాష్ట్ర ప్రభుత్వానికి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బీసీ సంఘాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మే24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులోని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మండల కార్యాలయంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిడ్డలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగల్యు ఇవ్వడం జరిగింది. నిన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. రేవంత్ రెడ్డి , ఈ యొక్క నిర్ణయాన్ని తెలియజేశారు. వారికి 136 బీసీ సంఘాల తరపున, మరియు మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి. బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి బీసీలపైన ప్రేమతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంతో ఆనందదాయకమని హర్షనీయమని,అదే విధంగా కేంద్ర ప్రభుత్వం కూడా త్వర త్వరగా తమ యొక్క నిర్ణయాన్ని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం, పార్లమెంట్లో బిల్లు పాస్ చేయాలని, కేంద్రం నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నందున ఇప్పుడు మన ముందున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంతో శుభ పరిణామాలమని మిగతా రాష్ట్ర రాజకీయాలు అన్ని పార్టీలకు కూడా ముందుకు వచ్చి మద్దతు ఇస్తూ తమ తమ నిర్ణయాలను ప్రకటిస్తూఅన్ని పార్టీలో ఉన్న బీసీ బిడ్డలు అందరిని ప్రోత్సహిస్తూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రకటన ద్వారా తెలియజేయాలని, కేంద్ర ప్రభుత్వంపై అన్ని బీసీ సంఘాల నాయకులు కలిసికట్టుగా బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యే విధంగా పోరాటం చేయాలని, బీసీల తరఫున అందరూ తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని తన అభిప్రాయాన్నిప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంఘ మణుగూరు మండల అధ్యక్షులు. వీరంకి వెంకట్రావు మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి మణుగూరు మండల 136 బీసీ కులాల తరఫున, మణుగూరు బీసీ మండల కమిటీ తరఫునప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఎంతోమంది బీసీ నాయకుల త్యాగఫలమే ఈ 42% రిజర్వేషన్ అని, వారి త్యాగాలను మరచిపోమని వారి స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వంలో కూడా 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యే వరకు 136 బీసీ సంఘాల ఐక్యతతో పోరాడుతామని. పార్లమెంట్లో బీసీ బిల్లు పాస్ అయ్యేంతవరకు మా పోరాటం ఆగదని, తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి .బుర్ర సోమేశ్వర్ గౌడ్, మణుగూరు మండలం బీసీ సంఘం అధ్యక్షులు. వీరంకి వెంకట్రావు గౌడ్, మణుగూరు మండలం బీసీ సంఘం ఉపాధ్యక్షులు,నాగారపు సతీష్ కుమార్ . మణుగూరు మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి.పెనుగొండ సాంబశివరావు, మణుగూరు మండల బీసీ సంఘం కోశాధికారి., పొదిల వీరబాబు. మణుగూరు మండలం బీసీ సంఘం ముఖ్య సలహాదారులు. జీవి .మరియు జి కుమారస్వామి డి.నర్సయ్య మున్నూరు కాపు సంఘం. అన్ని బీసీ సంఘ నాయకులు కుల బాంధవులు అన్ని పార్టీని నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 24: భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజితో కలిసి కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాటు పడుతున్న గొప్ప నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# భ్రూణ హత్యలు నివారించాలి

**- జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.**



మహబూబాబాద్, మే.24 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తాం న్యూస్ )శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ, పి. సి. పి.ఎన్.డి.టి ఆక్ట్ ల పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎక్కడైతే ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా ఏ హాస్పిటల్లో నైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి ఆక్ట్ ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్ పీడియాట్రిషన్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవని , ఐసిడిఎస్ సూపర్వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, హెచ్ ఈ ఓ లోక్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్ ఎల్. డి కంప్యూటర్స్, సిసి అనిల్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# మండల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన స్వర్ణ జ్యోతి ఉపాధ్యాయులు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం జడ్పీ హై స్కూల్ లో ఎంఈఓ అధ్యక్షతన విద్యాశాఖ వారు నిర్వహిస్తున్న మణుగూరు మండల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని అధికారులు ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నిర్వహించడం వారిలో ప్రతిభను మరింత మెరుగుపరిచేందుకు ఒక మంచి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఈ శిక్షణ తరగతుల వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని తెలియజేశారు తన విద్యారంగం చిన్నతనం నుండి ప్రభుత్వ విద్యాలయం లోనే కొనసాగిందని ప్రభుత్వ విద్యాలయాలలో చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేసిందని అమ్మ ఆదర్శ పాఠశాలలకు కొన్ని వందల కోట్లు నిధులు సమకూర్చి విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు మణుగూరు జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థుల కోరిక మేరకు 10 లక్షల రూపాయల నిధులతో గ్రౌండ్ లెవెలింగ్ చేపించామని, అదేవిధంగా మంచినీరు కొరకు మంచినీటి ప్యూరిఫై ప్లాంటును ప్రారంభించుకున్నామని విద్యార్థుల శ్రేయస్సు కొరకు మరిన్ని నిధులు సమకూర్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు ప్రభుత్వం ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో అద్దంకి నరేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓ స్వర్ణ జ్యోతి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు మణుగూరు ట్రైనింగ్ ఎస్సై మనిషా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ బూర్గంపాడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు శివ సైదులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రైల్వే ఎల్ సి 90 గేటు ఓపెన్ చేశారు

**-రైల్వే అధికారులకు ధన్యవాదాలు.**



గార్ల మే 24 నిజం న్యూస్: - సీతారామ ప్రాజెక్టు వలన, రైల్వే గేట్ ఎల్ సి 90 గల రైల్వే గేటు దాదాపు ఒక సంవత్సరం పాటు నిత్యం సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనుల వలన రహదారి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ రహదారి చూపెట్టకపోయే సరికి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఈ విషయంపై అనేకసార్లు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా అశ్రద్ధ చేయడం వలన గేటు ఓపెన్ చేయక పోవడం వలన చివరకు నిరసన కార్యక్రమాలు అఖిలపక్షం సామాజిక సంఘాల ఆధ్వర్యంలో చేస్తామని ప్రకటించడంతో ఉన్నంత మేరకు రైల్వే గేట్ ఓపెన్ చేసి, నిర్మాణ పనులు జరుగుతున్నందున వాహనాలు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. రైల్వే అధికారులు డిఎన్ దినకరన్ ఏఎన్ రమేష్ బాబు ఐ ఓ డబ్ల్యూ అఖిల్ ఏపీ డబ్ల్యు ఐ, కృష్ణ కుమార్ డి ఆర్ యు సి సి మెంబర్స్ ఖాదర్ బాబా లచ్చిరాం నాయక్, రైల్వే గేట్ ఓపెన్కు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు సంబంధించి ఆర్ అండ్ బి అధికారులు తెలియపరచడం జరిగింది. గేటు ఓపెన్ చేయడం వలన ప్రయాణికులు సంతోషం వ్యక్తపరిచారు. వెంటనే గేటు ఓపెన్ చేయడం వలన అఖిల పక్షం సామాజిక సంఘాల తరపున అభినందనలు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయంతో భారత్ సైన్యం సత్తా మరోసారి చాటింది



తొర్రూరు మే 24(నిజం చెప్పుతాం) ఆపరేషన్ సిందూర్ విజయం పురస్కరించుకుని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర్లు థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలను చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు మార్తీనేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ గారు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒకే ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ధ్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిస్సైళ్ళను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షిపణులతో కూల్చివేశారని , తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ పై పెద్ద ఎత్తున మన త్రివిధ దళాలు దాడులు చేసి పద కొండు ఏర్ భేస్ లు ధ్వంసం చేసి పాక్ ఆర్మీ ని కోలుకోలేని రీతిలో దెబ్బ తీసి ప్రపంచానికి మన త్రివిధ దళాల సత్తా మరోసారి నిరూపించింది అని తెలిపారు.భారత సైన్యానికి సంఘీభావం గా ప్రతీ భారతీయుడు విధిగా ఈ తిరంగా ర్యాలీ లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌడ రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి, గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్,యాకాంభరం,జంజిరాల నాగరాజు,దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, శేఖర్ సురేష్,విజయ్ కుమార్,విజయ, మహేష్,వినయ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ పై విరుచుకుపడ్డ పేర్ని నాని

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో సినిమా టికెట్ల ధరల విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, అధికారంలోకి వచ్చాక ఆయన మాట మార్చారని ఆరోపించారు. సినిమా థియేటర్ల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇదే సమయంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్‌పైనా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.9

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం...



ఏటూరునాగారం(ములుగు)మే24 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బిఆర్ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరానికి దాదాపు వివిధ గ్రామాల నుండి చాలామంది వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది.అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ బి అర్ ఎస్మండలఅధ్యక్షులురమణారెడ్డి మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులుసాధం గట్టయ్య యాదవ్, రంగాపూర్ మాజీ సర్పంచ్ జ్ఞానేందర్,యూత్ నాయకులుబట్టారి రాంప్రసాద్,కోపెల కిరణ్ ప్రసాద్,ఆవల హతీష్ రాయల సాగర్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అజహర్ ను సన్మానించిన బయ్యారం రామాలయ కమిటీ



బయ్యారం:మే. 24.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్. అజహర్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న బయ్యారం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ అజహర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు,సభ్యులు మధు, వైఎస్,సత్తిబాబు,పెద్దినేనివెంకటేశ్వరరావు,ఉప్పలయ్య,బాబురావు,వెంకటనారాయణ,తిరుపతి రావు,గోపాల్,మల్లయ్య,నాగు, నర్సయ్య,సుమన్,నరేందర్,లింగయ్య ముస్లిం పెద్దలు షరీఫ్,బాబా,బాషా మీరా,కమల్, నాగుల్ మీరా,జిలాని, ఆఫ్సర్, నియాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**- ఘనంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..**

**- భూపాలపల్లిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజి..**

**- పట్టణంలో 30 వార్డులకు 30 వార్డులూ కైవసం చేసుకోవాలి..**

**- ప్రజలు కోరుకుంటేనే అన్ని పదవులు వస్తాయి..**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 24: భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మున్సిపల్ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని, 30 వార్డుల్లో కాంగ్రెస్ నేతలు గెలుపొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని మొత్తం 30 వార్డుల ముఖ్య నేతలతో ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే





మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

## ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని వచ్చిన జవానుకు సన్మానం





బయ్యారం:మే. 24. (నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాసిం,యాకుబ్ బీ దంపతుల కుమారుడు షేక్ అజహర్ ఆర్మీ లో ఉద్యోగంలో చేస్తు ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని తన స్వగ్రామంకు వచ్చాడు. విషయం తెలుసుకున్న పిఆర్ టియు మండల అధ్యక్షులు మోహన్ నాయక్,ఎమ్ఈఓ దేవేంద్ర చారి ఆధ్వర్యంలో బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో షేక్. అజహర్ ఘనంగా సన్మానించారు. జవాన్ గురించి,ఆయన కుటుంబ యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జవాన్ అజహర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా మహబూబాబాద్ జిల్లా వాసిగా చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రామారావు,భాస్కర్,రమేష్,కిరణ్ సింగ్, శ్రీరామ్,భాస్కర్ చారి,సాదిక్ పాషా,వసంత కుమారి, తారాబాయి, సరస్వతి, శ్రీలత, అరుణ, సంధ్యారాణి,విజయశాంతి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# 26 బీసీ కులాలను తిరిగి చేర్చే విషయాన్ని బీసీ కమిషన్ పునరాలోచించాలి

**- జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 24(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించడం జరిగిందని తొలగించిన కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయంపై నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు సామాజిక వర్గాలు ఉన్నాయని అన్నారు. అయితే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014 లోని 6వ కేంద్ర చట్టం) కింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ జీ. వో.ఎం.ఎస్ నెంబర్. 3, 2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాలు /సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులుగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నటువంటి 26 కులాలను తొలగించడం జరిగిందని తెలిపారు. అప్పుడు తొలగించిన 26 కులాలను మళ్లీ చేర్చాలని చూడడం సరైన పద్ధతి కాదని అన్నారు. బీసీ జాబితాలో కులాలను చేర్చడమే జరుగుతుంది కానీ బీసీ కులాలకు రిజర్వేషన్ల పెంపు మాత్రం జరగడంలేదని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. చేశారు. తొలగించిన కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే విషయంలో రాష్ట్ర బీసీ కమిషన్ పునరాలోచించాలని డ్యాగల శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి



గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నిక ఏకగ్రీవం



పెద్దమందడి మండల రిపోర్టర్మే 24 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గుంటి ప్రేమ్ సాగర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ప్రతిపాదనను సమర్ధిస్తూ గ్రామ తాజా మాజీ అధ్యక్షుడు %=%. జగదీశ్వర్ రెడ్డి గారి అధ్యక్షతన మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు, యువకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇట్టి ప్రతిపాదనను సమర్ధిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంధ్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడు %+%. ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ తనను గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మన ప్రియతమ నాయకుడు వనపర్తి శాసన సభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిదంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ,ముఖ్యనాయకులు , కార్యకర్తలకు,యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దల, కార్యకర్తల,అభిమానుల అంచనాలను అందుకొని పార్టీకి అనునిత్యం నా యొక్క సేవలు అందిస్తానని అన్నారు

# నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరపాలి

తొర్రూరు మే 24(నిజం చెప్పుతాం) సిపిఐ మావోయిస్టు పార్టీ అఖిలభారత కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరపాలని తొర్రూరులోని తొర్రూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు డిమాండ్ చేశారు. నేడు తోరూరులోని అమరవీరుల స్తూపం వద్ద ఎన్కౌంటర్ల పేరుతో ఆదివాసీలు, అమాయక ప్రజలను చంపటం ఆపాలి అమరులకు జోహార్లు అంటూ వారికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మావోయిస్టులు కోరినట్టుగా శాంతి చర్చలు జరపటానికి కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని వారు ప్రశ్నించారు. శత్రుదేశం అయిన పాకిస్తాన్ తో సైతం యుద్ధం విరమించి చర్చలు జరపటానికి సిద్ధపడిన కేంద్ర ప్రభుత్వానికి మన దేశ ప్రజలు, రాజ్యాంగం ప్రకారం సర్వహక్కులు ఉన్న ఈ దేశ మావోయిస్టులతో చర్చలు ఎందుకు జరపరని ప్రశ్నించారు. మద్య భారతదేశంలోని అపార ఖనిజ సంపద,గనులు ఈ దేశ ప్రజల ప్రయోజనాలు, వారి అభివృద్ధి కోసం కాకుండా ప్రజలను వంచిస్తూ కార్పొరేట్ భవన జాతి కంపెనీల లాభాల కోసం ఒప్పందాలు చేసుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితిని ప్రశ్నించినందుకే అమాయక ఆదివాసి ప్రజలను చంపుతున్నారని ఆరోపించారు. వెనుకబడిన ప్రాంతాలైన ఏజెన్సీలలో అమాయక ఆదివాసి ఏరియాలలో వారి రక్షణ కోసం పెస చట్టం, భారత రాజ్యాంగంలోని 5 షెడ్యూల్,1/70 లాంటి ఎన్నో చట్టాలు ఉన్నా వాటిని లెక్కచేయకుండా భారత ప్రభుత్వం సాగిస్తున్న అప్రకటిత యుద్ధాన్ని విరమించాలని అన్నారు. ఈ దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు వలసలు కుల లింగ వివక్షతలు,ఆధిపత్యం లాంటి సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిజం ఉంటుందని దానిని లేకుండా చేయటం ఎవరి తరం కాదని వారు అన్నారు. పేద ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేత పీడనాలను ఐక్యంగా ఎదిరించే చైతన్యం అందించేదే కమ్యూనిస్టు భావజాలం అని దానిని సహించలేని బిజెపి ఆర్ఎస్ఎస్ సంపరివారశక్తులు రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రజలను నిర్మూలించే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఆరోపించారు. వ్యక్తులను చంపటం ద్వారా రాబోయే విప్లవాన్ని ఆపలేరని ఆ సమస్యలను పరిష్కరించడమే తప్ప బాధిత ప్రజలు తమకు తోచిన పద్ధతులలో తిరగబడతారని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి, ఘోర స్వామి, రైతు సంఘం నాయకులు గజ్జి యాకయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్, యు సి ఐ జిల్లా నాయకులు అరవపల్లి వెంకన్న, మాచర్ల మురళి, త్వరలో మున్సిపల్ అధ్యక్షుడు మంగళపెల్లి రామస్వామి, సిపిఎం నుండి దింపిటి రవి తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా అనూహ్యంగా మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో జనజీవనం కొంతమేర స్తంభించింది. ఇదిలా ఉండగా, నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది. సాయంత్రం బషీర్‌బాగ్, లక్డికాపూల్, లిబర్టీ, లంగర్ హౌస్, గోల్కొండ, కార్వాన్, గచ్చిబౌలి,జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, సనత్ నగర్, సికింద్రాబాద్, ఆల్వాల్, మియాపూర్, లింగంపల్లి వంటి అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన ఈ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.

# మినీ ట్యాంక్ బండ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-జెసిపి ఎక్కి ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**-2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు.**

బయ్యారం:మే. 24.(నిజం చెపుతాం)ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహాయ సహకారాలతో 10 రోజుల క్రితం కొత్తపేట–గంధంపల్లి గ్రామంలో ఇందిరా గాంధీ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. అందులో భాగమే ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్ బాండ్



పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జెసిపి ఎక్కి వారి చేతులమీదుగా ఊరకుంట చెరువులో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 2 కోట్ల 42 లక్షల నిధులతో హాస్టల్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్ కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గంధంపల్లి కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,కడియాల వెంకటరామయ్య, గోపాల్ ,కారుబోతుల రామ్మూర్తి అన్నపూర్ణ, సురేష్, , శివ, రవి,శీను, రాజు, రామయ్య, దుర్గారావు, పుల్లన్న, పుల్లూరి బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.



# కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి కేసిఆర్

**- కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి కేసితన కన్న కూతురికే టైం ఇవ్వలేదు కేసీఆర్**

**- సిఎల్పీ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 24 (నిజం చెపుతాం)10 సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారతో పరిపాలన చేశారు.కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా తో తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డవాళ్లను కూడా బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది.ఇంటి దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కోవర్టుల గురించి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేడు.ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెడితే కూడా ప్రజల తరపున అందుబాటులో లేదు ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అవసరంలేదు.మూడు నెలల్లో, గవర్నమెంట్ పడిపోతుందన్న కెసిఆర్ కుటుంబమే పడిపోతుంది.రేవంత్ రెడ్డి సర్కార్ ను కవచం లా కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నాం..మాకు ప్రజలు అండగా ఉన్నారు.కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు అని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు.కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలి.సీఎం నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నందుకు రాజీనామా చేయాలా..టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంత మందిని మెడ పట్టి గెంటారో తెలియదా..?స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కి అభ్యర్థులు లేరు.మీరు చేసిన అప్పులకు నెలకి 6,500 కోట్లు వడ్డీ కడుతున్నాం.సీఎం రేవంత్ రెడ్డి రాజినామ ఎందుకు చేయాలి.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినందుకు రాజినామా చేయాలా,500కే సిలిండర్ ఇచ్చినందుకు రాజీనామా చేయాలా,రేషన్ కార్డులు,సన్నబియ్యం ఇచ్చినందుకు రాజీనామా చేయాలా,రైతన్నలకు రుణమాఫీ చేసినందుకు రాజీనామా చేయాలా,తెలంగాణలో ఉన్న యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి ఇవ్వబోతున్నందుకు రాజీనామా చేయాలా.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు వింటుంటేనే మీ ఇంట్లో నిద్ర కూడా పట్టడం లేదు.టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భరించిన రోజున ఉన్న ఆల




నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు అలాంటి ఎందరినో నాయకులను బయటకు పంపిన చరిత్ర మీది.ఈటల రాజేందర్, రాజయ్యను బయటికి పంపింది నిజం కాదా,అధికారంలో వచ్చిన తర్వాత 70 రోజులు క్యాబినెట్ లేకుండా పరిపాలన చేసింది మీ అయ్య కాదా.సిగ్గు శరం లేకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూరు.ప్రజలలో పార్టీ బతుకుంది అని చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.మీలాంటి అహంకారం పాలన తెలంగాణ ప్రజలకు అవసరం లేదు.ఆర్

# నేడు వనపర్తికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాక..



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 24 (నిజం చెపుతాం) పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాంలో జరిపిన మారణకాండకు ప్రతీకారంగా భారత రక్షణ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య విజయవంతమైన సందర్భంగా దేశ సైనికులకు మద్దతుగా నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభమయ్యే తిరంగా ర్యాలీ కీ ముఖ్యఅతిథిగా ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి హాజరుకానున్నారని కావున భారతీయ జనతా పార్టీ శ్రేణులు సానుభూతిపరులు వర్తక వాణిజ్య సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాలు విద్యార్థి యువజన సంఘాలు తిరంగా ర్యాలీ లో పాల్గొని భారతదేశ సైనికులకు మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు కోకోన్వీనర్ కదిరే మధు తెలియజేశారు.

# భక్తి, ముక్తి ప్రదాయకం సామూహిక భజన...



వెల్దండ (నిజం చెప్పుతాం) మే 24: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర దేవాలయంలో ప్రతి శనివారం గ్రామ భజన బృందం భక్తిశ్రద్ధలతో భజన నిర్వహిస్తారు. భజన వల్ల మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుంది. సామూహికంగా భగవన్నామస్మరణ చేస్తూ, లయబద్ధంగా గొంతులు కలిపినప్పుడు మనసు అలౌకిక ఆనందంలో తేలియాడుతుందని అని అన్నారు.ఈ భజన కార్యక్రమంలో కాయితి చంద్రారెడ్డి,కాయితి జయంత్ రెడ్డి,ఎనుముల రాంరెడ్డి, కొమ్ముగోని వెంకటయ్య గౌడ్, కంఠం కృష్ణయ్య,పబ్బు చక్రవర్తి గౌడ్,గంగపురం మల్లయ్య,చెన్నోజు సత్యనారాయణ చారి,కాయితి రామచంద్రారెడ్డి, గంగాపురం కొండల్,పల్లె వంశి రెడ్డి,వెల్దండ కృష్ణమాచారి, పసుపుల రాఘవేందర్, చెన్నోజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఐ- రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ( ఎస్ ఎల్ సి సి )కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సభ్యుడిగా వికాష్ నియామకం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 24:కాకినాడ జిల్లా కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, యువ సామాజిక కార్యకర్త అయిన మద్దా వికాష్ ను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( ఎఫ్ సి ఐ) %-% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ( ఎస్ ఎల్ సి సి) సభ్యుడిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నియమించింది. ఈ గౌరవనీయమైన బాధ్యతను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ మంత్రి ప్రల్హాద్ జోషి ప్రకటించారు. సామాజిక సేవపట్ల నిబద్ధత, యువతలో చైతన్యం, ప్రజల్లో అవగాహన కలిగించడంలో వికాష్ ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు ఈ పదవికి అర్హతను చాటాయి.ఈ సందర్భంగా వికాష్ మాట్లాడుతూ తనకు సహకరించినవాసంశెట్టి సుభాష్ %-% కార్మిక, ఫ్యాక్టరీలు %o% బాయిలర్లు శాఖ మంత్రి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ %-% కాకినాడ లోక్‌సభ సభ్యులు, డా. చప్పిడి వెంకటేశ్వరరావు %-% ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారుఅనంతరం ఎస్ ఎల్ సి సి సభ్యుడిగా తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని, ధాన్యాల సేకరణ, నాణ్యత నియంత్రణలో పారదర్శకత కోసం కృషి చేస్తానని, ఫిర్యాదులపై వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, నిల్వ నష్టాలను తగ్గించి, ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తానని వికాష్ స్పష్టం చేశారు. ఎస్ ఎల్ సి సి కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయానికి, వినియోగదారుల సమస్యల పరిష్కారానికి, మరియు పౌరుల సంక్షేమానికి మార్గదర్శక వేదికగా నిలుస్తోందని తెలియజేశారు.

# ఉద్యాన రైతులకు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహకరం

**- కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్**





కాకినాడ, మే 24 (నిజం ప్రతినిధి):ఉద్యాన రైతులకు అన్ని విధాల మేలు చేసే ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ జిల్లాలో 6వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుంచి..అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. 0–6 వయసు చిన్నారులకు ఆధార్ నమోదు చేయడం, కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు మంజూరు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణానికి చేపట్టాల్సిన చర్యలు, పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ వర్గాల ప్రజలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అవసరమైన స్థలం గుర్తింపు, గృహ నిర్మాణాల పురోగతి, యోగాంధ్ర–2025 కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్.. జిల్లా స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తక్కువ పెట్టుబడితో ఎక్కువ రోజులు పాటు దిగుబడినిచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు జిల్లాలోని ఉద్యాన రైతులను ప్రోత్సహించాలన్నారు. ఎలాంటి వాతావరణ పరిస్థితులనైన తట్టుకోగల ఆయిల్ ఫామ్ సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో 6 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యం నిర్దేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు అవసరమైన చర్య చేపట్టాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు తప్పనిసరిగా నీటి గుంతలు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. 5 ఎకరాల లోపు సాగు చేసే చిన్న రైతులకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటేందుకు తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే ఉద్యాన రైతులకు వేగంగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంతో పాటు డీఆర్డీఏ, మెప్మాల ద్వారా స్వయం ఉపాధి మహిళలకు తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. బోర్లు ద్వారా వరి పంట సాగు చేసే రైతులు, మల్బరీ పంట సాగు చేసే రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసినట్లయితే అధిక లాభాలు పొం%శీ%ద వచ్చిందని కలెక్టర్ సూచించారు. గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్ ఇతర మెటీరియల్ అందుబాటులో ఉందని, లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి గ్రౌండింగ్ అయిన ప్రతి ఇల్లు నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పనిచేయాలన్నారు. చివరి దశకు చేరుకున్న గృహాలను వెంటనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.లబ్ధిదారులకు ఆప్షన్ త్రీ కింద గృహాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు వారికి నిర్దేశించిన సమయానికి కట్టక పోయినా, సక్రమంగా నిర్మించక పోయినట్లయితే వారికి మెమోలు జారీ చేసి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు రానున్న నెల నుంచి తొలకరి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన కౌలుదారులందరికి సీసీఆర్సీ (క్రాప్ కల్టివేటెడ్ రైట్ కార్డ్) కార్డులు మంజూరు చేయాలన్నారు. మండలం రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న రైతుల వివరాలు పరిశీలించి గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా సీసీఆర్సీ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద జిల్లాలో ఎస్సీ వర్గాల ప్రజలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ పెట్టుకోవడానికి వీలు లేని వారికి అందరికీ ఒకే చోట ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు తీరును రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పర్యవేక్షిస్తున్నందున అధికారులు మరింత శ్రద్ధ వహించి సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. 0–6 మధ్య వయసు ఉన్న చిన్నారులందరికీ వెంటనే ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లావాసులు భాగస్వామ్యం అయ్యేలా ప్రతి ఒక్కరితో రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఈ నెల 26 నుంచి వివిధ అంశాలపై గ్రామ, మండలం, జిల్లా స్థాయిల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న కార్యక్రమం కాకినాడ జిల్లాలో జూన్ ఆరున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లును ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. మండల స్థాయిలో జరిగే యోగ కార్యక్రమాలు, పోటీలు సక్రమంగా జరిగేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు, వివిధ శాఖ జిల్లా స్థాయి అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడల్ విన్నర్ దివ్యతేజకు అభినందనలు తాండ్ర సాంబశివరావు

బాపట్ల( నిజం చెపుతాం) మహారాష్ట్ర లోని పుణె లో ఈ నెల 16 నుండి 22 వరకు జరిగిన మూడవ నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ పొందినటువంటి తెలుగు తేజం బాపట్ల ముద్దు బిడ్డ ప్రముఖ కరాటే క్రీడాకారుడు దివ్యతేజను అభినందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. బాపట్ల పట్టణం విజయలక్ష్మీపురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కరాటే క్రీడాకారుడు దివ్యతేజ కు ఏర్పాటు చేసిన సన్మాన సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, బాపట్ల వాస్తవ్యుడు పూణే లో జరిగిన మూడవ నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ పొందటం సంతోష దాయకం అని కొనియాడి, ఇలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ఆదుకొని ప్రోత్సహిస్తే రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు వచ్చే అవకాశాలు ఉంటాయి అని తెలియ జేశారు. బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో దివ్యతేజ కరాటే మాస్టర్ గా కూడా ఎంతో మంది విద్యార్థులకు కూడో మరియు కరాటే లలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ పేరు పొందటం శుభ పరిణామం అని అన్నారు. నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ పొందిన దివ్యతేజ మాజీ సైనికుల కుటుంబానికి చెందిన వ్యక్తి కావటం గర్వ కారణం అని కొనియాడి వారి కుటుంబ సభ్యులైన శ్రీమతి అడే రాఘవాదేవి (విడో) మరియు ఆడే కిషోర్ లను కూడా సన్మానించి అభినందించారు. ఒక మంచి నేషనల్ స్థాయి క్రీడా కారునికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బాపట్ల అసోసియేషన్ సభ్యులను కూడా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సెక్రటరీ షేక్ కరిముల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, అబ్దుల్ రజాక్, కే ఆంజనేయులు, వల్లూరి భావన్నారాయణ , పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ రెడ్డి, బసివి రెడ్డి, ఆడే కిషోర్ మరియు శ్రీమతి ఆడే రాఘవాదేవి మొదలగు వారు పాల్గొన్నారు.



# మచిలీపట్నంలో శ్రీ ఉభయ వేదాంత పండిత సభలు

మచిలీపట్నం,మే 24,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.
కృష్ణా జిల్లా మచిలీపట్నం లో జూన్ 1నుండి 3వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్తలచే శ్రీ ఉభయ వేదాంత పండిత సభలు నిర్వహిస్తున్నట్లు యతిరాజ భవనం అధ్యక్షులు దొర్నాల హేమ ప్రకాష్ తెలిపారు.స్థానిక బలరామునిపేట లో వేంచేసియున్న శ్రీదేవీ,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ ఉభయ వేదాంత పండిత సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.జూన్ 1 నుండి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు,తిరిగి సాయంత్రం 6గంటల నుండి 8.30 వరకు జరుగుతాయని అన్నారు.ప్రసిద్ధి గాంచిన స్వాములచే వివిధ అంశాలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు వుంటాయని తెలిపారు.అందులో భాగంగా 1వ తేదీన .ఇ.ఎ .సింగరాచార్య స్వామి వారిచే శ్రీమన్నారాయుని కళ్యాణ గుణములు అనే అంశంపై, వి.వెంకటాచార్య స్వామివారిచే ద్వయమంత్రం,లక్ష్మీ వైభవం అనే అంశంపై,కే. ఈ.నరసింహ స్వామి వారిచే చరమ శ్లోకం తెలిపిన ధర్మాత్యాగము అనే అంశంపై,వి.ఎస్.కే.శ్రీరంగానాథన్ స్వామి వారిచే శ్రీమన్నారాయణుడు సర్వసుఖుడు అనే అంశంపై ప్రవచనాలు వుంటాయని చెప్పారు.అదేవిధంగా 2వ తేదీన కె.ఈ. స్థలసాయి స్వామి వారిచే శ్రీసూక్తం,లక్ష్మీవైభవం అనే అంశంపై ,ఎస్. జి.హెచ్.వి. నృసింహాచార్య స్వామి వారిచే శ్రీమన్నారాయణుని ఆరాధన మిక్కిలి సులభం అనే అంశం పైన, ఎం. టి.ఆళ్వార్ స్వామి వారిచే యతిరాజ విశ%శీ%తి అనే అంశంపై,పి.రంగనాథ్ స్వామి వారిచే శ్రీమన్నారాయణుడే మనచే భజింప తగినవాడు అనే అంశంపై,పి.రఘునాథ్ భట్టర్ స్వామివారిచే తిరుమలై భాగవత వైభవం అనే అంశంపై ప్రవచనాలు వుంటాయని అన్నారు. జి.మురళీకృష్ణ మాచార్య స్వామి వారిచే పురుష సూక్తం,ప్రతిపాద్య పురుషోత్తముడు అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు వుంటాయని వివరించారు.పట్టణంలో ఇటువంటి వేదాంత పండిత సభలు ఈ మధ్యకాలంలో జరగలేదని చెప్పారు.కావున భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి చక్కటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దొర్నాల హేమ ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# నిబద్ధతగా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మే 24:- వచ్చే నెల ఒకటి నుండి రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులు సంతృప్తి చెందే విధంగా సరుకులను కూటమి సర్కార్ అందివ్వనుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 65 ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు రేషన్ సరుకులను వారి ఇంటి వద్దనే అందివ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని అన్నారు. మానవసేవయే మాధవ సేవగా భావించి లబ్ధిదారులకు ఖచ్చితమైన తూనికలు, కొలతలతో అత్యంత పారదర్శకతతో ప్రభుత్వం సరుకులు అందివ్వను0దని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో విస్తరణకు వెంటనే అనుమతించాలని విజ్ఞప్తి

సమావేశంలో భాగంగా హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణకు సంబంధించిన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి ప్రధానిని అభ్యర్థించారు. ఈ విషయంలో పట్టణాభివృద్ధి శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు వ్యూహాత్మకమైన రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర, దక్షిణ భాగాలకు ఒకేసారి ఆర్థిక, మంత్రివర్గ అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన భూసేకరణ ఖర్చులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.అంతేకాకుండా ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా ఒక గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను నిర్మించే ప్రతిపాదనకు కేంద్రం సహకరించాలని రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో వాణిజ్య, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా హైదరాబాద్ సమీపంలో ఒక డ్రై పోర్టును ఏర్పాటు చేయాలనే ఆలోచనను కూడా ఆయన ప్రధాని దృష్టికి తీసుకువెళ్లారు. ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు మార్గంతో పాటు గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కరోనా కలవరం: అప్రమత్తమైన ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు

కరోనా మహమ్మారి పూర్తిగా అంతమైందని భావిస్తున్న తరుణంలో, దేశంలో మళ్లీ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నాయి.భారత్‌లో కొవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఇన్సాకాగ్) శనివారం ప్రకటించింది. ఎన్‌బీ.1.8.1 రకం కేసు ఏప్రిల్ నెలలో వెలుగు చూడగా, ఎల్ఎఫ్.7 వేరియంట్‌కు సంబంధించిన నాలుగు కేసులు మే నెలలో తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లో నమోదైనట్లు సంస్థ తెలిపింది.ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కొత్తగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీలో మూడేళ్లలో తొలిసారిగా 23 మందికి వైరస్ సోకింది. దీంతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. అయితే, కేసులు నమోదవుతున్నప్పటికీ, వ్యాధి తీవ్రత తక్కువగానే ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల వెల్లడించింది. అయినప్పటికీ, పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపింది.

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు.. 8 రోజుల ముందే దేశంలోకి ప్రవేశం

భారత వాతావరణ విభాగం (ఐఎండీ) దేశ ప్రజలకు చల్లని కబురు అందించింది. దేశంలో వ్యవసాయానికి ఊతమిచ్చే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ ఏడాది సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినట్టు ఐఎండీ వెల్లడించింది. మరో రెండు మూడు రోజుల్లో ఏపీలోకి ప్రవేశించే అవకాశం ఉంది. వీటి ప్రభావంతో జూన్ రెండో వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలాఉంటే.. అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే మొదటిసారి. చివరిసారిగా 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. గతేడాది రుతుపవనాలు మే 30న వచ్చాయి. కానీ, ఈ ఏడాది ఆరు రోజులు ముందుగానే వచ్చేశాయి. కాగా, 2023లో వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాయి. అలాగే 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఇక, ఈసారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం

హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా అనూహ్యంగా మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో జనజీవనం కొంతమేర స్తంభించింది. ఇదిలా ఉండగా, నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది.సాయంత్రం బషీర్‌బాగ్, లక్డికాపూల్, లిబర్టీ, లంగర్ హౌస్, గోల్కొండ, కార్వాన్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, సనత్ నగర్, సికింద్రాబాద్, ఆల్వాల్, మియాపూర్, లింగంపల్లి వంటి అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా కురిసిన ఈ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరడానికి తీవ్ర అవస్థలు పడ్డారు.దేశ వ్యవసాయానికి జీవనాధారమైన నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించాయి. శనివారం ఇవి కేరళ తీరాన్ని తాకినట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ మొదటి వారంలో ప్రవేశించాల్సిన రుతుపవనాలు, ఈసారి సుమారు ఎనిమిది రోజుల ముందే దేశంలోకి అడుగుపెట్టడం గమనార్హం

## ఎల్ఐసీ సంచలనం: 24 గంటల్లో లక్షల పాలసీలు, గిన్నిస్ రికార్డు!

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. కేవలం 24 గంటల వ్యవధిలో అత్యధిక సంఖ్యలో బీమా పాలసీలను విక్రయించి గిన్నిస్ వరల్డ్ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది జనవరి 20వ తేదీన ఈ అసాధారణ విజయాన్ని అందుకున్నట్లు ఎల్ఐసీ తాజాగా ఓ ప్రకటనలో అధికారికంగా తెలియజేసింది. తమకున్న భారీ ఏజెంట్ల వ్యవస్థ వల్లే ఈ ఘనత సాధ్యమైందని, దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించిందని సంస్థ పేర్కొంది.జనవరి 20న దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసీ ఏజెంట్లు అద్భుతమైన పనితీరు కనబరిచారు. ఆ ఒక్క రోజే, ఏకంగా 4,52,839 మంది ఏజెంట్లు కలిసి మొత్తం 5,88,107 జీవిత బీమా పాలసీలను జారీ చేసినట్లు ఎల్ఐసీ తెలిపింది. బీమా రంగ చరిత్రలో కేవలం 24 గంటల్లో ఇన్ని పాలసీలు జారీ కావడం ఇదే మొట్టమొదటిసారని సంస్థ తెలిపింది.తమ ఏజెంట్లు తమ కార్యదక్షతతో ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పారని ప్రశంసించింది. ఇది తమ ఏజెంట్ల అలుపెరగని కృషికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడింది. ఎల్ఐసీ తన వినియోగదారులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే తమ ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది.ఎల్ఐసీ వ్యవస్థాపక దినోత్సవమైన జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) అయిన సిద్ధార్థ మొహంతి, ప్రతి ఏజెంట్ కనీసం ఒక్క పాలసీ అయినా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఏజెంట్లు ఉత్సాహంగా పాల్గొని ఈ అరుదైన రికార్డును సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

# రేవంత్ రెడ్డి, కవిత మంచి ఫ్రెండ్స్: ధర్మపురి అర్వింద్

కేసీఆర్ తన పిల్లలను రాజకీయాల్లోకి తీసుకురావడం వల్లే బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి పట్టిందని అర్వింద్ అన్నారు. నిజానికి, కేసీఆర్ తర్వాత పార్టీలో ఆ స్థానం హరీశ్ రావుదేనని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఎంతో తెలివైన రాజకీయ నాయకుడని, ఎవరి గురించి ఎక్కువగా మాట్లాడినా వారికి అనవసర ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని ఆయనకు తెలుసని, అందుకే బీఆర్ఎస్ ప్లీనరీలో బీజేపీ గురించి ఎక్కువగా ప్రస్తావించలేదని అర్వింద్ అన్నారు. ఈ విషయం కవితకు తెలియదని వ్యాఖ్యానించారు.అయితే, తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో కేసీఆర్‌ను అర్వింద్ ప్రశంసించారు. కేసీఆర్ పదమూడేళ్ల పోరాటం వల్లే తెలంగాణ సాధ్యమైందని, అందరినీ కలుపుకొనిపోయే నాయకుడిగా ఆయన వ్యవహరించారని కొనియాడారు. ఆంధ్రా నేతలను తట్టుకుని రాష్ట్రాన్ని సాధించడం కేసీఆర్‌కే సాధ్యమైందని, లేకపోతే ప్రత్యేక రాష్ట్రం వచ్చేదే కాదని స్పష్టం చేశారు. తాము ఎన్ని విమర్శలు చేసినా, ఈ విషయంలో కేసీఆర్ ఘనతను కాదనలేమని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్ష బలంగా ఉందని, ఆ వాదాన్ని కేసీఆర్ తన వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో సమర్థంగా ముందుకు తీసుకెళ్లారని అర్వింద్ వివరించారు.

# కడప జిల్లాలో రోడ్డు ప్రమాదం... అక్కడికక్కడే ఐదుగురు మృతి

ఏపీలోని కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. జిల్లాలోని సి.కె.దిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ వద్ద లారీ, కారు ఢీకొన్నాయి. గువ్వలచెరువు ఘాట్ మలుపు వద్ద కారుపైకి లారీ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడిక్కడే మృతిచెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# కంపెనీ తీసేస్తానంటోంది.. మేనేజర్ రిజైన్ చేయమంటోంది.. సోషల్ మీడియాలో ఉద్యోగి పోస్టు వైరల్

"వచ్చే వారం మిమ్మల్ని తొలగిస్తూ హెచ్ఆర్ నుంచి ఆదేశాలు వస్తాయి. ఈ లోపే రాజీనామా చేస్తే నోటీస్ పీరియడ్ డబ్బులు ఇప్పిస్తా" అని అమెజాన్ మేనేజర్ ఒకరు తన సబార్డినేట్ కు సలహా ఇచ్చారు. ఏటా అందుకునే వార్షిక బోనస్ కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఈ వార్త తనను పిడుగులా తాకిందంటూ సదరు ఉద్యోగి వాపోయారు. కంపెనీ తొలగించే వరకు వేచి చూడాలా, మేనేజర్ చెప్పినట్టు రాజీనామా చేయాలా.. ఏంచేయమంటారు అంటూ సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్ లో సలహా కోరాడు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ గా మారింది. దీనిపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఎక్కువమంది మాత్రం రిజైన్ చేయవద్దని, కంపెనీ తొలగిస్తేనే చట్టపరంగా దక్కాల్సిన ప్రయోజనాలు అందుతాయని సూచిస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. అమెజాన్‌లో లెవెల్ 3 ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు ఇటీవల తన మేనేజర్‌తో మాట్లాడారు. "ఈ శుక్రవారం లేదా వచ్చే వారంలోగా హెచ్ఆర్ మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం ఉంది. కాబట్టి, మీరు స్వయంగా రాజీనామా చేయడమే మంచిది. ఈ రోజే మీతో రాజీనామా చేయించాలని నాకు ఆదేశాలు అందాయి" అని మేనేజర్ చెప్పినట్లు సదరు ఉద్యోగి తన రెడ్డిట్ పోస్టులో పేర్కొన్నాడు.ముందే రాజీనామా చేస్తే, నోటీస్ పీరియడ్ లో పనిచేయాల్సిన అవసరం లేకుండా ఆ కాలానికి సంబంధించిన డబ్బులు చెల్లిస్తామని మేనేజర్ హామీ ఇచ్చినట్లు ఉద్యోగి తెలిపారు. అయితే, "ప్రతి సంవత్సరం మే నెలలో మాకు వార్షిక బోనస్ వస్తుంది. ఇప్పుడు రాజీనామా చేస్తే ఆ బోనస్ రాదేమోనని భయంగా ఉంది" అని ఆయన తన ఆందోళన వ్యక్తం చేశాడు. "మేనేజర్ సూచనను పాటించవద్దని ఓ స్నేహితుడు సలహా ఇచ్చాడు. ఒకవేళ రాజీనామా చేయకపోతే ఉద్యోగంలో నుంచి తొలగించి, భవిష్యత్తులో కంపెనీలో చేరే అవకాశం లేకుండా బ్లాక్‌లిస్ట్ చేస్తామని మేనేజర్ అంటున్నారు" అని చెప్పాడు.ఈ పోస్ట్‌పై నెటిజన్లు భిన్న రకాలుగా స్పందించారు. కొందరు రాజీనామా చేయమని సూచించగా, చాలా మంది మాత్రం అందుకు వ్యతిరేకంగా సలహాలిచ్చారు. "రాజీనామా చేస్తే నోటీస్ పీరియడ్ డబ్బులు ఇవ్వాల్సిన చట్టపరమైన బాధ్యత కంపెనీకి ఉండదు. అదే కంపెనీ తొలగిస్తే, నిబంధనల ప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. మీ మేనేజర్ మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు" అని మరో నెటిజన్ సూచించారు. మరికొందరు మాత్రం, అందుబాటులో ఉన్న సెలవులు వాడుకుంటూ కొత్త ఉద్యోగం వెతుక్కోవాలని, రాజీనామా మాత్రం చేయవద్దని సలహా ఇచ్చారు. మొత్తంగా, ఈ వ్యవహారం ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను, కార్పొరేట్ సంస్థల వైఖరిని మరోసారి చర్చనీ

# సీఆర్ దేవుడైతే... ఆయన చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరు? కవితకు ఆది శ్రీనివాస్ సూటి ప్రశ్నలు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దేవుడితో పోల్చిన ఆమె, తన లేఖ లీక్ అయిందంటూ చేసిన ఆరోపణలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దేవుడైతే, మరి పార్టీలో దెయ్యం ఎవరంటూ ఆయన కవితను సూటిగా ప్రశ్నించారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన కవిత శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ... తాను కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు లీక్ అయిందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. "కవిత గారూ.. కేసీఆర్ దేవుడైతే, మరి బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఎవరు? మీ లేఖను లీక్ చేసిందెవరు? కేసీఆర్ పక్కనే ఉంటున్న కోవర్టులు ఎవరు? మీపై పార్టీలో కుట్రలు పన్నుతున్నదెవరు?" అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.సొంత తండ్రిని నేరుగా కలవకుండా లేఖ ఎందుకు రాయాల్సి వచ్చిందని ఆది శ్రీనివాస్ నిలదీశారు. "మీకు ఫాంహౌస్‌లోకి ప్రవేశం లేదా? ఎవరు మిమ్మల్ని అడ్డుకుంటున్నారు?" అని ప్రశ్నించారు. లేఖ లీక్ కావడంపై కేసీఆర్‌ను వివరణ కోరతారా? అని కూడా ఆయన అడిగారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ వ్యవహారంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని, ఇంత జరుగుతున్నా మీ కుటుంబం ఎందుకు మీకు అండగా నిలవడం లేదని ఆయన అన్నారు.అంతేకాకుండా, "ఎయిర్‌పోర్టులో మీకు స్వాగతం పలకడానికి బీఆర్ఎస్ నేతలు ఎందుకు ముందుకు రాలేదు? మీ లేఖ నకిలీదని మీ సొంత పత్రిక అయిన 'నమస్తే తెలంగాణ'లో ఎవరు వార్త రాయించారు?" వంటి కీలకమైన ప్రశ్నలను ఆది శ్రీనివాస్ లేవనెత్తారు. ఈ ప్రశ్నలతో బీఆర్ఎస్‌లోని అంతర్గత పరిణామాలపై ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# మహారాష్ట్రలో దారుణం.. వైద్య విద్యార్థినిపై తోటి విద్యార్థులే సామూహిక అత్యాచారం

మహారాష్ట్రలోని సాంగ్లీలో దారుణం జరిగింది. మత్తు మందు ఇచ్చి వైద్య విద్యార్థినిపై తోటి విద్యార్థులే సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కర్ణాటకలోని బెళగావికి చెందిన బాధితురాలు (22) మహారాష్ట్రలోని సాంగ్లి జిల్లాలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతుంది. ఈ నెల 18న రాత్రి 10 గంటలకు తన సహచర విద్యార్థులతో కలిసి సినిమా చూడాలనుకుంది. అయితే, వారిలో ఒకరు అంతకుముందే ఆమెను తన ఫ్లాట్‌కు తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ మరో మెడికల్ స్టూడెంట్‌తో పాటు ఓ యువకుడు ఉన్నాడు. నలుగురు కలిసి మద్యం సేవించారు. మత్తులో ఆమెకు స్పైక్డ్ డ్రింక్ ఇచ్చారు. అది తాగిన తర్వాత బాధితురాలు స్పృహ కోల్పోయింది. దీంతో ఒకరి తర్వాత ఒకరు ముగ్గురు ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ప్రశ్నించింది. దాంతో ఎవరికైనా చెబితే చంపేస్తామని ముగ్గురు నిందితులు ఆమెను బెదిరించారు. కానీ, బాధిత యువతి తనకు జరిగిన ఘోరాన్ని తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో వారు విశ్రాంబాగ్ పోలీసులను ఆశ్రయించారు. దాంతో పోలీసులు నిందితులపై భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ కింద సామూహిక అత్యాచారం, ఇతర అభియోగాల కింద కేసు నమోదు చేశారు. నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు... వారు పుణె, షోలాపూర్, సాంగ్లికి చెందినవారని, అంతా 20 నుంచి 22 ఏళ్ల లోపువారేనని వెల్లడించారు. న్యాయస్థానం వారిని మే 27 వరకు పోలీసు కస్టడీకి అప్పగించిందని తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.